# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 07 సెప్టెంబర్ 2025


## జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చెయ్యండి

రాజంపేట, సెప్టెంబర్6 ప్రభాతవా ర్త



ఈ నెల 13 న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చెయ్యాలని 3వ అదనపు జిల్లా జడ్జి ప్రవీణ్ కుమార్ కోరారు. శనివారం పోలీసు అధికారులు, బ్యాంకు అధికారులు ,ఇన్సూరెన్స్ కంపెనీ వారితో కోర్టు హాల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ అన్ని రాజీ కావలసిన కేసు లను కక్షిదారులను పిలిపించి రాజీ చేసుకునే విధంగా ఆయా అధికారులు కృషి చేయాలని సూచించారు. వీలైనంత త్వరగా కేసులను పరిష్కరించుకొని కక్షిదారులు ప్రశాంతంగా జీవించాలని తెలిపారు. రాజీ మార్గమే రాజ మార్గం అని పేర్కొన్నారు. కక్షిదారులు తమ వివాదాలు పరిష్కరించుకోవాలని దీనికి జాతీయ లోక్ అదాలత్ మంచి వేదిక అని, ప్రజలందరూ ఈ జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పోలీస్ అధికారులు, బ్యాంకు అధికారులు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.హనుమత్ నాయుడు, ఏపీపీ జానీ, న్యాయవాదులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామికి భాద్రపద మాస ప్రత్యేక పూజలు

బద్వేలు, సెప్టెంబర్ 6 , ప్రభాతవార్త



నియోజకవర్గం గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం నందు భాద్రపదమాసం ప్రారంభంతో రెండవ శనివారం సందర్భంగా వైభవంగా అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. తదుపరి స్వామి, అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. తదుపరి వచ్చిన భక్తులు మాట్లాడుతూ పెంచలయ్య స్వామి అనారోగ్య సమస్యలను కనుగొని తగిన జాగ్రత్తలు,సూచనలు తెలుపుతారు. అదే విధముగా మాకు ధైర్యం ఇస్తూ మా సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేసి మాకు పరిష్కారాలు కూడా తెలిపి మా సమస్యలకు త్వరగా తీరడానికి తగిన పూజలు తెలిపి నిత్యం మాకు అందుబాటులో ఉంటారని తెలిపారు. తదుపరి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

### రాష్ట్రంలో 5 కోట్ల మందికి 25 లక్షల చొప్పున

# వైద్యం భీమా దేశ చరిత్రలోనే రికార్డ్

### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్



మాట్లాడుతున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్



వినతి పత్రం అందజేస్తున్న జగన్మోహన్ రాజు



మంత్రి సత్య కుమార్, నాగోతో రమేష్ నాయుడుకు గజమాల వేస్తున్న దృశ్యం

రాజంపేట, సెప్టెంబర్6 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఐదు కోట్ల మంది ప్రజలకు 25 లక్షల చొప్పున వైద్య సదుపాయం కల్పించే భీమా సౌకర్యం దేశ చరిత్రలోనే ఓ రికార్డు. ఇంతవరకు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ప్రవేశపెట్టిన విధంగా రాష్ట్రంలో నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకం. ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ తో పాటు ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకాల ద్వారా అందరికీ వైద్యం అందించే ఈ ఆరోగ్య విధానం ప్రజలకు వరం లాంటిదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై. సత్యకుమార్ పేర్కొన్నారు. రాజంపేటలో శనివారం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన నాగోతు రమేష్ నాయుడు ఆత్మీయ అభినందన సమావేశంలో పాల్గొన్న మంత్రికి కూటమి నేతలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. మంత్రితోపాటు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన రమేష్ నాయుడు ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ,అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. వైద్య రంగంలో రాష్ట్రంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి వైద్య రంగాన్ని ప్రజలకు సేవలు అందించే విషయంలో పక్కాగా చేపడుతున్నామన్నారు. రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. తాను కూడా అన్నమయ్య జిల్లా వాసిని మదనపల్లిలో పుట్టి పెరిగానన్నారు. విద్యార్థి దశ నుంచి ఉద్యమాలలో పాల్గొని మంత్రి స్థాయికి చేరుకున్నట్టు తెలిపారు. నాకోసం రమేష్ నాయుడు చిన్నతనం నుంచి విద్యార్థి ఉద్యమాల్లో దుర్గా పాల్గొని నేడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగాడని కొనియాడారు. సన్మాన గ్రహీత రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు మాట్లాడుతూ అందరి సహకారం తోనే ఈరోజుకి పార్టీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎదగలిగానన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్న తాను ఏబీవీపీ విద్యార్థి దశ నుంచి చురుగ్గా పాల్గొనేవాదినన్నారు.ఏబీవీపీ ఉద్యమాల్లో జైలుకి వెళ్ళినప్పుడు మిత్రులు ఎంతో సహాయం అందించి తనను బయటకు తెచ్చారన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించిన పార్టీకి ఎప్పుడు రుణపడి ఉంటానని, తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అంకితభావంతో పనిచేసి రాష్ట్రంలో బిజెపి అభివృద్ధికి శక్తివంచ లేకుండా కృషి చేస్తానన్నారు. కార్యక్రమం టిడిపి రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ చమట్టి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి సత్యకుమార్ కు విజ్ఞప్తి చేశారు .ఈ మేరకు ఆసుపత్రిలో పలు వైద్య పరికరాలు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లాబీజేపీ అధ్యక్షుడు సాయి లోకేష్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ,జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ,ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి , జనసేననేత శ్రీనివాసరాజు , కూటమినేతలు పాల్గొన్నారు.

### రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని మంత్రికి వినతి

పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రమైన రాజంపేటలో జిల్లా కేంద్రం చేయాలని జిల్లాల పునర్విభజ్జన ప్రభుత్వ ఏర్పాటు చేసిన మంత్రివర్గ సభ్యుల్లో ఒకరైన సత్యకుమార్ కు రాజంపేట జేఏసీ నేతలు వినతిపత్రం అందజేశారు. రాజంపేటలో జిల్లా కేంద్రంలో ఉన్నాయని ఈ మేరకు జిల్లా సాధన సమితి నేతలు లక్ష్మీనారాయణ, ఎస్వీ రమణ తదితరులు వివరించారు.

## సోలార్ ప్లాంట్‌ను ప్రారంభించిన మంత్రి



ఓబులవారిపల్లి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

ఓబులవారిపల్లి మండలం మంగంపేట కడప చెన్నై ప్రధాన రహదారి పక్కన ఉన్న గల్లా పెట్రోలు బంకు వద్ద శనివారం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు టి సత్తి కుమార్ యాదవ్ సోలార్ ప్లాంట్ ను బిజెపి సీనియర్ నాయకులు గల్లా శ్రీధర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ సందర్భంగా గల్లా శ్రీధర్ కుటుంబ సభ్యులనుదేశించి ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా పార్టీని నమ్ముకుని బిజెపి పార్టీలో కొనసాగుతుండడం ఎంతో శుభ పరిణామం పార్టీ ఎప్పుడు కార్యకర్తలను విస్మరించదని ఓపికతో ఉండండి భవిష్యత్తు ఉంటుందని పార్టీకి చేసిన సేవలను అభివర్ణించారు మంగంపేటలో నే కాకుండా రైల్వే కోడూరు లోని అతిపెద్ద బిజెపి పార్టీగా మనం అవతరించబోతున్నామన్నారు సీనియర్ నాయకులు మన పార్టీలో ఉండడం ఎంతో అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి నాగోతు రమేష్ నాయుడు రాష్ట్ర బీజేపీ నాయకులు గల్లా శ్రీధర్ గడ్డం చెంగల్ రాజు ప్రశాంత్ రెడ్డి రామసుబ్బారెడ్డి గల్లా చలపతి గల్లా వెంకటరమణ గల్లా శ్రీనివాసులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మదనపల్లితో నాకు విడదీయలేని బంధం వుంది

### జీవిత సత్యాన్ని నేర్చుకున్నది ఇక్కడే

### రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

మదనపల్లి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



మదనపల్లితో నాకు 30 సంవత్సరాల విడదీయలేని బంధం ఉందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి, బిజెపి జాతీయ కార్యదర్శి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. శనివారం రాత్రి మదనపల్లి పట్టణం, శ్రీకృష్ణ కళ్యాణ మండపంలో బిజెపి నాయకులు, తన ఆత్మీయులు, స్నేహితులు ఎంతో ఘనంగా సత్య అన్నతో ఆత్మీయ సమావేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మదనపల్లి అన్నమయ్య సర్కిల్లో మంత్రి సత్య కుమార్ కు ఘన స్వాగతం పలికారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. అక్కడ జరిగిన ఆత్మీయ సమావేశంలో సత్య కుమార్ మాట్లాడుతూ తనకు జీవిత పాఠాలు నేర్పిన గడ్డ మదనపల్లి అన్నారు. నేను ఈ స్థాయిలో ఉన్నానంటే అందుకు ఈ ప్రాంతంలో నేర్చుకున్న విద్య, ఆప్యాయత, అనురాగాలే కారణమన్నారు. ఈ గాలి, ఈనెల, తిన్న తిండి ఎప్పటికీ గుర్తు ఉంటుందన్నారు. మంత్రి అయిన తర్వాత మదనపల్లికు రెండుసార్లు రావాల్సి ఉన్న అనుకోని పరిస్థితుల వల్ల రాలేకపోయినట్లు తెలిపారు. ఒకప్పుడు మదనపల్లిలో నక్సలైట్ల ప్రభావం ఉండేదని, ఒక విద్యార్థి నాయకుడిగా ఎదిరించినట్లు గుర్తు చేశారు. ప్రొద్దుటూరులో పుట్టానని, మదనపల్లిలో చదివిన తనను ధర్మవరం ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. అందుకే ఒక కన్ను ప్రొద్దుటూరు, మరో కన్ను మదనపల్లి, మనో నేత్రంగా ధర్మవరంను భావిస్తున్నట్లు చెప్పారు. ఈ సన్మాన కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, కేంద్ర బిజెపి నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి, ఎన్ సేతు, టిడిపి సీనియర్ నాయకులు రాటకొండ బాబు రెడ్డి, సీడ్స్ మల్లికార్జున నాయుడు, టౌన్ బ్యాంక్ చైర్మన్ విద్యాసాగర్, మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం, జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నరేంద్రబాబు, 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంక దినకర్, బిజెపి నాయకులు గుత్త హరికృష్ణ, గోల్డెన్ వ్యాలీ రమణారెడ్డి, పులి నరేంద్ర రెడ్డి, ఎల్లంపల్లి ప్రశాంత్, భగవాన్, మఠం కిరణ్ కుమార్, జర్మనీ రాజు, వెంకటరమణారెడ్డి, పిల్ల స్వామి నాయక్, ఓసూరి కిరణ్ కుమార్, పొత్తూరి శ్రీకాంత్, ఏబీవీపీ విజయ్ కుమార్, ఆంజనేయ ప్రసాద్, భువనేశ్వరి సత్య, కోసూరి భవాని, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను నెంబర్ వన్ స్థాయికి తీసుకురావాలి

కడప కలెక్టరేట్ , సెప్టెంబర్ 6 : ప్రభాతవార్త





ఏడేళ్లలో జరిగిన అభివృద్ధిని స్ఫూర్తిగా తీసుకుని.. మరో ఏడాదిలో వైఎస్ఆర్ కడప జిల్లాను జాతీయ స్థాయిలో నెంబర్ వన్ స్థాయికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు. ఆకాంక్ష జిల్లా, ఆకాంక్ష బ్లాకుల్లో ఆరు విభాగాల్లో లక్ష్యాలను సాధించిన నేపథ్యంలో.. సంబంధిత భాగస్వామ్య శాఖల అధికారులు, ఫ్రంట్ లైన్ అధికారులు, సిబ్బందిని అభినందిస్తూ.. శనివారం కడప మాధవి కన్వెన్షన్ హాలులో "సంపూర్ణత అభియాన్ సత్కార కార్యక్రమం" ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా.. ఆకాంక్ష జిల్లా, బ్లాకుల లక్ష్య సాధనకు చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించి ఆయా శాఖలు ప్రదర్శించిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటైన సభలో.. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే లు ఎడిపి భాగస్వామ్య శాఖల అధికారులు, ఫ్రంట్ లైన్ అధికారులు, సిబ్బందికి పథకాలను, ప్రశంసా పత్రాలను బహుకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కడప ఆకాంక్ష జిల్లాలో ఎంపిక కాబడిన చింతకొమ్మదిన్నె, జమ్మలమడుగు ఆకాంక్ష బ్లాక్ లలో నీతీ ఆయోగ్ గుర్తించిన 6 అంశాల్లో "సంపూర్ణత అభియాన్" కార్యక్రమాన్ని సంభందిత శాఖలైన వైద్య ఆరోగ్య, శిశు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, విద్య, నైపుణ్యాభివృద్ధి, వ్యసాయ, పట్టణాభివృద్ధి మొదలైన శాఖల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వము గుర్తించిన ఆరు ముఖ్యమైన ఇండికేటర్స్ (జీవన ప్రమాణాలు మెరుగు పరచుటలో) సంబంధించి సంతృప్తికర స్థాయిని పొందడమే సంపూర్ణత అభియాన్ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అయితే ఫిబ్రవరి 2024 నాటికి ఆకాంక్ష జిల్లా, బ్లాకుల్లో వైద్య ఆరోగ్య రంగంలో ప్రెగ్నెంట్ ఉమెన్ సమస్యలను, ఐసిడిఎస్ లో బాలింత తల్లుల పోషకాహార సమస్యలు, విద్య శాఖలో ఎడ్యుకేషన్ లో మౌలిక సదుపాయలు, వ్యవసాయంలో సాయిల్ హెల్త్ కార్డులు పంపిణి, గ్రామీణాభివృద్ధి రంగాలలో SHGS గ్రూపులకు బ్యాంకు రుణాలు అందజేయడం.. వంటి ఆరు అంశాల్లో జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకుని వచ్చే సంపూర్ణత అభియాన్ అభివృద్ధి లక్ష్యాన్ని 100 సంతృప్తికర స్థాయిలో సాధించినందులకు గాను నీతి ఆయోగ్ మన జిల్లాకు మొదటి ర్యాంకును ప్రకటించడం జరిగిందన్నారు. ఆరు ప్రమాణికాల్లో అభివృద్ధిని ఆకాంక్షిస్తూ.. 2018 నుండి ఇప్పటి వరకు పూర్తిస్థాయి అభివృద్ధిని సాధించడం జరిగిందన్నారు. అందుకు కృషి చేరిన ఆయా శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందిని అభినందిస్తున్నామన్నారు. ఆకాంక్ష జిల్లా, బ్లాకుల్లో రాబోవు ఆరు నెలల్లో మనం సాధించవలసిన లక్ష్యాలను సంతృప్త స్థాయిలో అధిగమించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో పి4 పథకంలో భాగంగా "స్టార్ట్ అప్ కడప" ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సెంటర్ నిర్మాణం కోసం పునాది వేయడం జరిగింది. జిల్లాలో 85 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగులో ఉన్నాయని, జిల్లా అధిక వృద్ధిలో ఉద్యాన పంటలు కీలక పాత్ర పోషిస్తోందనడంలో అతిశయోక్తి లేదన్నారు. అలాగే సూక్ష్మనీటి సాగు పథకం ద్వారా జిల్లాలో ఉద్యాన పంటలకు మంచి సహకారం అందివ్వడం జరుగుతోంది. డ్వామా పథకం ద్వారా జిల్లాలో నీటిని పొదుపు చేస్తూ.. వాటర్ హార్వెస్టింగ్ పనులను లక్ష్యాలను అధిగమించి పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని అన్ని కెనాల్స్ పరిధిలోని చెరువులను పునరుద్ధరించి భూగర్భ జలాలను రిస్టోర్ చేయడం జరుగుతోందన్నారు. అభ్యసన సమర్థ్యాలను మెరుగు పరచడంలో జిల్లా ముందంజలో ఉందన్నారు. ఫైనాన్సియల్ ఇంక్లుషన్ లో భాగంగా 6 పారామీటర్లకు సంబంధించి జిల్లాలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా అన్ని రకాలుగా ముందంజలో ఉన్నామన్నారు. స్కిల్ డేవెలప్మెంట్ కు సంబంధించి రూరల్, అర్బన్ లెవెల్ లో అనేక నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. రానున్న ఆరు నెలల్లో మరిన్ని సాంకేతిక నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించి అనేక రకాల విద్యా ఉపాధి, ఉద్యోగ అవకాశాలను జిల్లా యువతకు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ ఆకాంక్ష జిల్లాల మరియు బ్లాకుల అభివృద్ధి లక్ష్యసాధనలో నే కాకుండా వైఎస్ఆర్ కడప జిల్లా మరో సంవత్సరంలో రాష్ట్రస్థాయిలోనే కాకుండా దేశ స్థాయిలో కూడా ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అనేక రకాలైన సహజ వనరులు అందుబాటులో ఉన్నాయని, స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుంటూ జిల్లా కలెక్టర్ సరికొత్త ఆలోచనలతో జిల్లాను గ్రామీణ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి తీసుకువెళుతున్నారన్నారు. తమ వంతు కృషిగా జిల్లా యంత్రాంగం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో సహాయ సహకారాలు ప్రభుత్వం నుంచి అందిస్తామన్నారు. ఆస్పిరేషన్ జిల్లాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ చేపట్టిన ఆలోచనలు రాష్ట్రంలోనే ఆదర్శనీయంగా మారాయన్నారు. జిల్లాలో మొట్టమొదటిసారిగా ఏర్పాటుచేసిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ ద్వారా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని రుచికరంగా సూచిక ఆరోగ్యకరంగా వేగవంతంగా బడి పిల్లలకు అందజేయడం జరుగుతుంది ఈ స్మార్ట్ కిచెన్ లను జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో అమలు చేయడం జరుగుతోందన్నారు. అంతేకాకుండా ఎక్కడో పట్టణాల్లో నగరాల్లోనే ఉండే స్కిల్ డెవలప్మెంట్ అందించే "కడప స్టార్ట్ అప్" సెంటర్ ని మన జిల్లా కేంద్రం నిర్మాణానికి.. సరికొత్త ఆలోచనతో పునాది వేశారన్నారు. జిల్లా మరో ఆరు నెలల్లో ఆ కేంద్రం పూర్తి అయితే జిల్లాలోని యువతకు ఉపాధి అవకాశాల కోసం సాంకేతిక నైపుణ్యాలను అందించగలుగుతామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు అభివృద్ధి సాధనకు చిహ్నంగా హస్త ముద్రికలను అద్దడంతో పాటు.. జిల్లాకు హాష్ ట్యాగ్ కొటేషన్లను కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి హాజరతయ్య, డిఎంహెచ్ఓ డా నాగరాజు, ఐసిడిఎస్ పిడి రమాదేవి, డీఈవో శంశుద్దీన్, డిఏవో చంద్రా నాయక్, డిఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి, ఎల్డిఎం జనార్ధనం, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, నీతి ఆయోగ్ యంగ్ ప్రొఫెషనల్స్ తదితరులు పాల్గొన్నారు.

# మండలాల స్మార్ట్ కిచెన్ పనులు వేగవంతంగా పూర్తి చేయండి

కడప కలెక్టరేట్ , సెప్టెంబర్ 6 : ప్రభాతవార్త

మండలాల స్మార్ట్ కిచెన్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లాలోనీ మండలాల్లో స్మార్ట్ కిచెన్ ల నిర్మాణాల అంచనాలు,టెండర్లు, మెటీరియల్ సంబంధిత అంశాలపై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీసీ ద్వారా నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఇప్పటికే కడప, సి కె దీన్నే, జమ్మలమడుగు మూడు మండలాల్లో స్మార్ట్ కిచెన్ లను విజయవంతంగా ప్రారంభించి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందచేస్తున్నామని తెలిపారు. మిగిలిన 33 మండలాలలో వివిధ స్కూళ్లలో స్మార్ట్ కిచెన్ల నిర్మాణాలకు సంబంధించి టెండర్లు పిలిచి రానున్న మూడు నెలల్లో పూర్తి చేసే విధంగా అధికారులు ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేయాలని ఆదేశించారు. ప్రతి స్మార్ట్ కిచెన్ 1200 చదరపు అడుగులలో నిర్మాణాలు చేపట్టాలన్నారు అలాగే స్మార్ట్ కిచెన్ కు సంబంధించిన మెటీరియల్ ఆయా మండలాలలో విజయవంతమైన వ్యక్తులను గుర్తించి పి 4 భాగస్వామ్యంతో అందించే విధంగా కృషి చేయాలన్నారు. బద్వేల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో ఇప్పటికే పి4 భాగస్వాములను గుర్తించామని అదేవిధంగా మిగిలిన మండలాలు త్వరితగతన గుర్తించాలన్నారు.స్మార్ట్ కిచెన్ లకు అవసరమైన ప్రకృతి వ్యవసాయ కూరగాయలు, ఆకుకూరలు అందజేయడానికి స్వయం సహాయక గ్రూపులను భాగస్వామ్యం చేయాలన్నారు. అలాగే స్మార్ట్ కిచెన్ పరిధిలోని పాఠశాలలకు ఆహార పదార్థాలను సరఫరా చేయడానికి ఏజెన్సీల ద్వారా వాహనాలను గుర్తించాలన్నారు. ప్రతి స్మార్ట్ కిచెన్ కు కిచెన్ మేనేజర్ నియమించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ డిఎం జోయల్ విజయ్ కుమార్,డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి, డిఇఓ శంషుద్దీన్,డ్వామా పిడి ఆదిశేషారెడ్డి, సీపీఓ హజరతయ్య, పంచాయతీ రాజ్ ఎస్ ఈ మద్దన్న, తదితర అధికారులు పాల్గొన్నారు.



## పరీక్షలను పటిష్టంగా నిర్వహించాలి

కడప కలెక్టరేట్ , సెప్టెంబర్ 6 : ప్రభాతవార్త



ఈ నెల 07వ తేదీన జరిగే ఫారెస్ట్ సబ్ ఆర్డినేట్ సర్వీసెస్ సంబంధించి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ మరియు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ స్క్రీనింగ్ పరిక్షల నిర్వహణ పై సంబందిత అధికారులతో సమావేశం. జిల్లాలోని 17 పరీక్షా కేంద్రాల్లో నిర్వహిస్తున్న A.P. ఫారెస్ట్ సబ్ ఆర్డినేట్ సర్వీసెస్ సంబంధించి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ మరియు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ స్క్రీనింగ్ పరిక్షలను పకడ్బందీగా నిర్వహించాలని పరిపాలన అధికారి కె. విజయ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివరం కలెక్టరేట్ పి.జి.ఆర్.యస్ హాల్ లో.. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో నిర్వహించే ఫారెస్ట్ సబ్ ఆర్డినేట్ సర్వీసెస్ సంబంధించి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ మరియు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ స్క్రీనింగ్ పరిక్షల నిర్వహణ పై... పరిపాలన అధికారి కె. విజయ కుమార్ గారు ఏపీపీఎస్సీ పరీక్షల జిల్లా ప్రత్యేక అధికారులైన పర్యవేక్షకులు శ్రీమతి యం. అమ్మాజీ, ఎ.యం. మాధవిలతా, సి హెచ్ దీప్తి, సెక్షన్ ఆఫీసర్స్ తో కలిసి పరీక్షల విధులు కేటాయించిన 17 మంది లైజెన్ ఆఫీసర్లు, 17 మంది చీఫ్ సూపరింటెండెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిపాలన అధికారి కె. విజయ కుమార్ మాట్లాడుతూ.. ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో ఫారెస్ట్ సబ్ ఆర్డినేట్ సర్వీసెస్ సంబంధించి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ మరియు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టుల భర్తీ కోసం.. ఈ నెల 07వ తేదిన ఉదయం 10.00 గంటల నుంచి 12.30 గంటల వరకు మరియు మధ్యానం 03.00 గంటల నుంచి 05.30 గంటల వరకు నిర్వహించనున్న పరీక్షను పటిష్టంగా, పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులు తమ పరీక్ష కేంద్రాలకు ఉదయం 08.30 గంటల నుండి 09.45 గంటల వరకు మరియు 01.30 గంటల నుండి 02.45 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలి అని సూచించారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. లైజెన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరువైజర్లు, పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేసి పరీక్షలను సజావుగా, ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా జరిగేలా చూడాలని సూచించారు. పోలీసు శాఖ ప్రతి సెంటర్లో బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థులు, వారి వెంట వచ్చే వారికి ఎలాంటి కొరత లేకుండా ఆయా పరీక్ష కేంద్రాల యాజమాన్యాలు అన్ని వసతులను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని కడప నగర పరిధిలో 09, చింతకొమ్మదిన్నె మండల పరిధిలో 04, ప్రొద్దుటూరు మండల పరిదిలో 04 పరీక్షా కేంద్రలతో కలిపి మొత్తం 17 కేంద్రాలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపియున్నారు. కలెక్టర్ కార్యాలయము నందు తి.శి. ఫారెస్ట్ సబ్ ఆర్డినేట్ సర్వీసెస్ సంబంధించి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ మరియు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ స్క్రీనింగ్ పరిక్షలకు సంబంధించి హెల్ప్ డెస్క్ 08562246344 గల నంబరు 05.09.2025 నుండి 07.09.2025 వరకు కార్యాలయ సమయం ప్రకారం పరీక్షాకు హాజరగు అభ్యర్థుల సహాయార్థం ఏర్పాటుజేయడమైనదిగా తెలిపియున్నారు. ఈ కార్యక్రమంలో పరిపాల అధికారి, ఏపీపీఎస్సీ సిబ్బంది, లైజెన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు మరియు లైన్ డిపార్టుమెంట్లు(లేబర్,పోలీస్,మెడికల్,ఎపియస్ ఆర్.టి.సి, ఎపియస్ పి.డి.సి.యల్) శాఖల సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒకరిలో భక్తి భావం పెంపోదాలి..

**లక్కీరెడ్డి పల్లి; సెప్టెంబర్ 06 ప్రభాతవార్త**



ప్రతి ఒక్కరులో భక్తి భావం పెంపొందాలని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని దిన్నపాడు కాస్పలో కొలువైన శ్రీ అనంత పద్మనాభ స్వామి వార్షికోత్సవం కార్యక్రమంకు మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి హాజరై పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ వ్రతానికి అధిపతి శ్రీ విష్ణువు అనంత పద్మనాభ స్వామిఅని, నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.వారితో దీన్నపాడు ఎంపీటీసీ సుబ్బారాయుడు, వెంకటరమణ ఆచారి, రామాంజులు,భక్తులు తదితరులు ఉన్నారు.

## జిల్లా తెదేపా అధ్యక్ష పదవికి వన్నెతెచ్చే వ్యక్తి రవి ప్రకాష్ నాయుడు

**పీలేరు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త;**



రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవికి అర్హుడు పార్టీకి వన్నె తెచ్చే వ్యక్తి రవి ప్రకాష్ నాయుడేనని పీలేరు కు చెందిన వేపుల బైలు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సాఫ్ట్వేర్ ఇంజనీర్ ప్రదీప్ నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు ప్రవేశపెట్టిన తెలుగుదేశం పార్టీతో అనుబంధం కలిగి పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి సేవ చేసి పార్టీ అధికారం కోల్పోయినప్పుడు కూడా తమ క్యాడర్ను వెంటబెట్టుకొని వారికి కావలసిన అవసరాలను తమ వంతుగా నిర్వర్తిస్తూ పార్టీగా సేవ చేసిన ఏకైక వ్యక్తి కలకడ మండలానికి చెందిన రవి ప్రకాష్ నాయుడు అన్ని విధాల అర్హుడని ఆయన అన్నారు అదేవిధంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రదీప్ నాయుడు రాష్ట్ర పరిధిలో రైతుల కోసం పోరాటం చేసే యోధుడుగా ప్రసిద్ధిగాంచిన రవి ప్రకాష్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అండదండలతో రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధిగా పదవిని కట్టబెట్టడం వల్లనే ఆయన మరింత కృషి, పట్టుదలతో తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ పేద ప్రజలకు సైతం అందుబాటులో ఉండి పీలేరు నియోజకవర్గంలోనే కాకుండా రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో తమ బలగాన్ని బందు గణాన్ని తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం నమోదు చేయించడంలో ముందున్న ఏకైక వ్యక్తి రవి ప్రకాష్ అయినాని ప్రదీప్ నాయుడు అన్నారు పార్టీ కోసం సైనికుడిలా పని చేయడమే కాకుండా పార్టీలో కుల మత భేదాలకుతీతంగా తమ వంతుగా పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తో కలిసి తమ క్యాడర్ను పార్టీ కోసం పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా పార్టీని గెలిపించడం ఆయనకే చెల్లునని ప్రదీప్ అన్నారు. ముఖ్యంగా యువతను ఆకట్టుకొని రైతులను సంతృప్తిపరిచి మహిళలను గౌరవించి పదవులలో మహిళలకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని ఘనణీయంగా పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషించిన రవి ప్రకాష్ కి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు అప్పగించాలని పలువురు కోరుతున్నట్లు ప్రదీప్ నాయుడు తెలిపారు .సాఫ్ట్వేర్ రంగంలో ఉన్న నియోజకవర్గాలలో యువతను గత శాసనసభ ఎన్నికలకు మునుపు సమావేశపరిచి ఆర్థికంగా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి తమ వంతు స్వతహాగా నిధులు ఖర్చు చేయడంలో ముందుకు పోవాలన్న గతంలో జరిగిన సంఘటనలే నిదర్శనమని ప్రదీప్ నాయుడు తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో పాటు యువ నాయకుడు మంత్రి లోకేష్ కూడా రవి ప్రకాష్ పై నమ్మకముతోనే రైతు సంఘం అధికార ప్రతినిధిగా పదవి బాధ్యతలు అప్పగించినట్లే తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్ష పదవిని కూడా కట్టబెట్టాలని కోరుకుంటున్నట్లు ప్రదీప్ నాయుడు తెలిపారు.

## కడప పాలకవర్గం మళ్లీ వైసీపీ దే..

**కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:**



రానున్న కడప కార్పొరేషన్ ఎన్నికలలో వైసిపి విజయం సాధించి మళ్లీ పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తుందని మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాష, కడప మేయర్ కే.సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, ఈస్ట్, వెస్ట్, నార్త్, సౌత్ జోన్ ల అధ్యక్షులు ఐస్ క్రీమ్ రవి, రామ్మోహన్ రెడ్డి, నాగేంద్ర రెడ్డి, ఇలియాస్ లు విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక అవినీతి ఎక్కువైందని, అభివృద్ధి జరగలేదని, సంక్షేమాలు అర్హులకు అందడం లేదని విమర్శించారు. వైసిపి సౌత్ జోన్ అధ్యక్షులు ఐస్ క్రీమ్ రవి ఆధ్వర్యంలో శనివారం కడప హరిత ఫంక్షన్ హాల్లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ఉద్యమాల పుట్టిన పార్టీ, పార్టీకి కార్యకర్తలే బలం. వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తాం. వాళ్ల సమస్యలు మా సమస్యలే అని స్పష్టం చేశారు. మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో 2.0 ప్రభుత్వం ద్వారా అందరికీ న్యాయం జరుగుతుంది. కడప కార్పొరేషన్ ఎన్నికల్లో మళ్లీ పాలకవర్గం వైసిపి దీనని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సౌత్ జోన్ అధ్యక్షులు ఐస్క్రీం రవి, నార్త్ జోన్ ఇలియాస్ బిహెచ్, వెస్ట్ జోన్ అధ్యక్షులు నాగేంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివప్రసాద్, బంగారు నాగయ్య, జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జయచంద్రారెడ్డి, జిల్లా యువజన అధ్యక్షుడు దేవి రెడ్డి ఆదిత్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు టిపి.వెంకటసుబ్బమ్మ, జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షుడు గురుసాయి దత్త, బసవరాజు, బాబు, సుబ్బరాయుడు, పస్తం అంజి, అర్జున్, సిందే రవిచంద్ర, వినోద్, చైతల్య, చెన్నయ్య, సంపత్, అరిఫుల్లా, జిలాన్, షఫీ, చాక్లెట్ గౌస్, అలీ అక్బర్, రఫీ, బసవరాజు, పాలోన్నారు.

## ఆటో డ్రైవర్లకు ఎస్సై కౌన్సెలింగ్

**రామసముద్రం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



పోలీస్‌స్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు ఎస్సై డి. రమేష్ బాబు శనివారం కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ బాబు ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ జాగ్రత్తలు, అతివేగంతో ఆటో నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అలాగే ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, సమాజ పట్ల ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఎస్సై డి. రమేష్ బాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దురాక్రమణ చేస్తే చర్యలు తప్పవు

**రామసముద్రం సెప్టెంబర్6 ప్రభాతవార్త**

రామసముద్రం మండలం ఆర్ నడింపల్లె గ్రామ పంచాయతీ బల్లసముద్రం గ్రామ సమీపంలో వెలిసిన అతి పురాతన శ్రీ వాళీశ్వర స్వామి దేవాలయానికి సంబంధించిన భూములను దేవాదాయ ఈవో రమణ ఆధ్వర్యంలో శనివారం రెవిన్యూ అధికారులు సర్వే నిర్వహించారు.తాము నిర్వహించిన సర్వే నివేదికను కలెక్టర్ కు అందజేస్తామని ఈవో రమణ తెలిపారు. దేవాదాయ శాఖకు చెందిన భూములను కబ్జాలు చేస్తే చట్టపరమైన చర్యలు తో పాటు వారిపై కేసులు అయితాయని హెచ్చరించారు. ఈ సర్వేలో పాల్గొన్న ఈవో రమణ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేటుపరం చేయాలని నిర్ణయించడం శోచనీయం

**వేంపల్లె: సెప్టెంబర్ 06 (ప్రభాత వార్త):**

ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రయివేటు పరం చేయాలని నిర్ణయించడం శోచనీయం దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రెడ్డి ఆరోపించారు. పులివెందుల , ఆదోని ,మదనపల్లి, మార్కాపురం ,పార్వతీపురం, అమలాపురం, బాపట్ల ,నర్సీపట్నం, పెనుగొండ ,పాలకొల్లు ఈ పది ప్రభుత్వ వైద్య కళాశాలలను ,వాటికి అనుబంధంగా ఉన్న ఆసుపత్రులను ప్రవేట్ పరం చేయాలని ,కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలని చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించడం శోచనీయమన్నారు. శనివారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ కళాశాలలలో ప్రైవేట్ యాజమాన్యాలు ఎంబిబిఎస్ సీట్లను కోట్ల రూపాయలకు అమ్ముకుంటారని ,తద్వారా పేద విద్యార్థులు వైద్య, విద్యకు దూరమవుతారని , ఒక విధంగా ఈ చర్య ప్రతిభకు పాడె కట్టడమే అవుతుందని తులసిరెడ్డి ధ్వజమెత్తారు . సంబంధిత ఆసుపత్రుల్లో పేదలకు ఉచిత వైద్యం లభించదని ఆ విధంగా రోగులకు కూడా ప్రభుత్వం అన్యాయం చేసినట్టు అవుతుందని తులసి రెడ్డి అన్నారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్టీఆర్ వైద్య, విద్యను ప్రైవేటుపరం చేయవద్దని అనేవారు. అందుకు పూర్తి విరుద్ధంగా ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉన్న కూటమి ప్రభుత్వం వ్యవహరించడం గర్హ నీయమని తులసి రెడ్డి అన్నారు. ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## భూ వివాదంలో మహిళపై దాడి

**రామసముద్రం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :**

మండలంలోని రాగిమాకులపల్లె క్రాస్ వద్ద మున్వర్‌బాషా ఖాద్రీ దర్గా భూ వివాదంల దర్గా సభ్యురాలు ముబీనాబీపై దాడి జరిగింది. ఈ దాడిలో ముభీనాబీ తలకు తీవ్రంగా గాయమైంది. దర్గా ఛైర్మెన్ మున్వర్ అలీషా ఖాద్రీ మృతి తరువాత దర్గా కమిటీ సభ్యులు మున్వర్ కుమారుడు గౌసిఫీర్ మధ్య దర్గా కమిటీ ఛైర్మెన్ పదవి కోసం గత కొన్ని నెలలుగా వివాదంన నెలకొంది. ఈ నేపథ్యంలో రాబోయే రెండు నెలల్లో దర్గాలో ఉరుసు జరుగుతోంది. దీని నిర్వహణకోసం ఇరువర్గాల మధ్య శనివారం ఘర్షణ జరిగింది. దాడిచేసిన వారిపైకఠినచర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## నిమ్మనపల్లెలో స్వామిత్వపై శిక్షణ

**నిమ్మనపల్లె, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :**



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలో స్వామిత్వ (భూములు)పై శనివారం శిక్షణా తరగతులను నిర్వహించారు. నిమ్మనపల్లె ఎంపిడిఓ కార్యాలయంలో కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిసెంట్లతో ఎంపిడిఓచే నిర్వహించారు. స్వామిత్వ సర్వేను వేగవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎంపిడిఓతో పాటు ఈఓఆర్డి, కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వినాయకుని ఉత్సవంలో పాల్గొన్న పాటూరి



**చిట్వేలి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**

స్థానిక కే ఎస్ అగ్రహారం గ్రామంలోని వినాయకుని నిమజ్జన ఊరేగింపు కార్యక్రమంలో టిడిపి నాయకులు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ పాటూరి శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతించి, ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలను అందించారు. తదుపరి పాటూరి శ్రీనివాసులు రెడ్డిని,నాగిరెడ్డి కరుణాకర్ రెడ్డిని,సీఐ వెంకటేశ్వర్లును, ఎరువుల అంగడి కరిముల్లాను శాలువా పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉప ఎంపీపీ సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎంపీటీసీ బండారు గుండయ్య,వెంకటసుబ్బయ్య,సువ్వారపు సుబ్రహ్మణ్యం, వెంకటేశు, నాయిని శ్రీను, లడ్డు, శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు.

## టిడిపి మాజీ వైస్ ఎంపిపి రామకృష్ణారెడ్డి మృతి

**రామసముద్రం సెప్టెంబరు 6 ప్రభాతవార్త**

రామసముద్రం మండల టిడిపి మాజీ వైస్ ఎంపిపి గుండ్లపల్లె రామకృష్ణా రెడ్డి 81 శనివారం మృతి చెందారు. ఈయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తుది శ్వాశ విడిచినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. రామకృష్ణారెడ్డి టిడిపి ఆవిర్భావం నుంచి టిడిపి నేత గా ఉంటూ మూగవాడి పంచాయతీకి మూడుసార్లు సర్పంచిగా,2000, 2005 లో టిడిపి మండల వైస్ ఎంపిపి గా పనిచేసారు.

## ఘనంగా వినాయక స్వామి విగ్రహ నిమజ్జనం

**కలికిరి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**



మండలంలోని పాత హరిజనవాడలో శనివారం వినాయక స్వామి విగ్రహ నిమజ్జన కార్యక్రమం వినాయక యూనియన్ సంఘం యువకుల ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. వినాయక చవితి పండగ సందర్భంగా గ్రామంలో వినాయక స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. వినాయక స్వామి విగ్రహానికి నిత్యం పూజలు చేసి శనివారం పురవీధుల్లో ఊరేగించడం జరిగింది. దీంతో భక్తులు స్వామి వారికి పూజలు నిర్వహించారు. నిర్వాహకులు భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వినాయక స్వామి విగ్రహ నిమజ్జన కార్యక్రమంలో కలికిరి సీఐ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ బాదుషావలీ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, గ్రామ పెద్దలు శ్రీనివాసులు, సహదేవయ్య, సి.హరి, ఎ.కిరణ్, టి.సహదేవయ్య, వినోద్, సి.గురుప్రసాద్, నరసింహులు, రెడ్డయ్య, పి.సుధాకర్, పలువురు వినాయక యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

**కలికిరి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**

కలికిరి మండలం కలికిరి పట్టణంలోని క్రాస్ రోడ్డు కలకడ రోడ్డు వాసుల డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కలికిరి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ రెడ్డి వారి యోగేష్‌రెడ్డి, ఈవో జి.అశోక్ శనివారం పనులు చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా కలికిరి మేజర్ పంచాయతీలోని కలికిరి క్రాస్ రోడ్డు కలకడ రోడ్డు మార్గంలో డ్రైనేజీ లేకపోవడం వలన ఆ మార్గంలో మురికి నీరు అంతా రోడ్డుపై పారి దుర్గంధభరితమై ఇటు ప్రయాణికులు, అటు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో కలికిరి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ రెడ్డివారి యోగేష్‌రెడ్డి, ఈవో అశోక్ ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు శాశ్వత పరిష్కారం దిశగా జేసీబీతో కాలువ తీయించి డ్రైనేజీ పనులను చేపట్టారు. మరో మూడు రోజుల్లో కాలువ నిర్మాణం పూర్తి చేసి మురుగునీటి శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్న పాత్రికేయులు



**పులివెందుల, సెప్టెంబర్ 6 , ప్రభాత వార్త:**

ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పాత్రికేయులు పెంచుతున్నారు అని కోవిడ్ లోకూడా ప్రజలకు కోవిడ్ పై అవగాహన కల్పించడంలో పాత్రికేయుల పాత్ర మరువలేనిది అని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు అన్నారు. పాత్రికేయ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అమ్మవారిశాల నందు పాత్రికేయ మిత్రుడు గా మరియు ఆర్యవైశ్య సంఘ కార్యకలాపాలలో విశిష్ట సేవలందిస్తున్న పుల్లయ్యని ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు. పాత్రికేయ రంగంలో మరియు ఆర్య ఆర్యవైశ్య సంఘ విభాగాలలో చురుకుగా పనిచేస్తూ అమ్మవారి సేవలలో విశిష్ట సేవలు అందిస్తున్న పాత్రికేయ మిత్రుడు పుల్లయ్యను వాసవి క్లబ్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్, జోనల్ చైర్ పర్సన్ సగల మహేంద్ర బాబు, డివిజన్ చైర్ పర్సన్ నాగభూషణం ఆర్య వైశ్య సంఘ అధ్యక్షులు శ్రీనివాసులు మహిళా మండలి మరియు వనితా క్లబ్ అధ్యక్షురాలు మేడ సుబ్బరత్నమ్మ మరి ఇతర ఆర్యవైశ్య సంఘ సభ్యులు దుప్పాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేస్తూ తను ఎంచుకున్న రంగంలో మరింత రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు మరియు అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మన మిత్ర పరిశీలన



**దువ్వూరు, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజల చేతిలో ప్రభుత్వం మనమిత్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. శనివారం మండల పరిధిలోని అన్నపు సాత్రపల్లె, గుడిపాడు గ్రామాల్లో ప్రజలకు మనమిత్రపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ వాట్సాప్ నెంబర్ కు మెసేజ్ చేస్తే మీకు కావలసిన సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఆధార్ కార్డు అలాగే రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలు వంటి వాటికి సంబంధించి అన్ని వివరాలు దీని ద్వారా నమోదు చేసుకోవచ్చు అన్నారు. ఈ అవకాశాలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. అలాగే ఏవైనా చెల్లించాలన్నా మనమిత్ర వాట్సాప్ ద్వారా చెల్లించవచ్చు అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి వీరభద్రుని ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

**చిట్వేలి,సెప్టెంబర్ 6,ప్రభాతవార్త:**



స్థానిక పాత చిట్వేలి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయానికి బెంగళూరుకి చెందిన పారిశ్రామిక వేత్త పద్మరాజు రామ చంద్రరాజు కుటుంబం బహుకరించిన 10 లక్షలు విలువ చేసే స్వామి, అమ్మవారి ఉత్సవ విగ్రహాల ఊరేగింపును శనివారం ఆలయ కమిటీ వైభవంగా నిర్వహించింది. మేళ తాళాలతో, మంగళ వాయిద్యాలతో ఆలయం నుంచి చిట్వేలి గ్రామ ప్రధాన వీధిలో ఊరేగింపును నిర్వహించారు. ప్రతి ఇంట కొబ్బరికాయను, ఫలాలను సమర్పించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ పెద్దలు పులిహోరం ను ప్రసాదంగా దారి వెంబడి పంచిపెట్టారు. కార్యక్రమంలో అర్చకులు,ఆలయ పెద్దలు,గ్రామస్తులు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్తుపై అవగాహన కల్పించండి.



**తంబళ్లపల్లె సెప్టెంబర్ 6 ప్రభాతవార్త ః**

తంబళ్లపల్లె మండలం లోని విద్యుత్ వినియోగదారులు సోలార్ విద్యుత్ పై దృష్టి సారించాలని విద్యుత్ శాఖ ఈ. ఈ గంగాధరం సూచించారు. శనివారం సాయంత్రం ఆయన తంబళ్లపల్లె మండల కేంద్రంలో విస్తృతంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, దుకాణాలు, వ్యాపార సముదాయాల విద్యుత్ సరఫరా పై ఆరా తీశారు. ఈ సందర్భంగా వినియోగదారులతో విద్యుత్ సరఫరా, లో వోల్టేజ్ సమస్యలు సిబ్బంది పనితీరు పలు సమస్యలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలంలో విద్యుత్ సమస్యలపై అప్రమత్తంగా ఉండి పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా సోలార్ విద్యుత్తు పై వినియోగదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆయన వెంట ఏడి గోవిందరెడ్డి, ఏ ఈ సురేంద్ర, సబ్ ఇంజనీర్ శేషుబాబు, లైఫ్ ఇన్స్పెక్టర్లు భాస్కర్, నాగరాజు, లైన్మెన్లు శంకర, నాగేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

## కస్తూరిబాను పరిశీలించిన వైద్య బృందం



**దువ్వూరు, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**

స్థానిక పుల్లారెడ్డిపేటలో ఉన్న కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని శనివారం వైద్య బృందం పరిశీలించారు. ఫీవర్ లార్వా సర్వేలో భాగంగా తనిఖీ బృందం పాఠశాలలోని వివిధ ప్రదేశాలను పరిశీలించారు. పాఠశాల బయట, లోపల నీటి నిల్వలు, చెత్తా చెదారాలు, పిల్లల చదువులు, వంటచేయు గది, స్నానాల గదులు, నీటి సరఫరా మంచినీరు తదితర వాటిని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య సహాయ అధికారి యదార్ధ రావు మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రత పాటించాలన్నారు. వర్షాల సీజన్ అయినందువల్ల దోమలు ఎక్కువగా వస్తాయని వాటి వల్ల వాంతులు, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. అందువల్ల దోమలు కుట్టకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఏదైనా వైద్య పరంగా సమస్య ఉంటే రక్త పరీక్ష చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మల్లీశ్వరీ, శ్రావణి, మాధవి లతలు పాల్గొన్నారు.

## బిజెపి పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### మంత్రి సత్యకుమార్



మంత్రికి ఘనస్వాగతం పలుకుతున్న నాయకులు

**మదనపల్లె, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :**

గ్రామస్థాయి నుంచి బిజెపి పటిష్టతకు పార్టీ శ్రేణులు కలిసికట్టుగా కృషి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని అంగళ్ళు బస్టాండులో పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ సంక్షేమం, అభివృద్ధితో పాటు అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం జరిగేలా చర్యలు చేపడుతున్నారని తెలిపారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి నడిపిస్తున్నారని ప్రపంచ దేశాల్లో భారత్‌ను అగ్రగామిగా తీసుకువచ్చేందుకు పిఎం నరేంద్ర మోడీ చేస్తున్న కృషి గొప్ప విషయమని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. అంగళ్ళులో కూటమి నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి, జీవిఐసి కరస్పాండెంట్ ఎన్‌వి.రమణారెడ్డి, సురేంద్రయాదవ్, శెట్టి సీతారామ్‌బాబు, తిరుమల పాలడెయిరీ కరుణాకర్‌రెడ్డి, బావాజాన్, ఆటోరాజా, ప్రసన్న, రెడ్డిశేఖర్‌రెడ్డి, కార్యకర్తలు మంత్రికి ఘనస్వాగతం పలికారు.

## సంపూర్ణ అభియాన్ సత్కార కార్యక్రమంలో ఎమ్మెల్యే



**పెండ్లిమర్రి, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:**

సంపూర్ణ అభియాన్ సత్కార కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టరుతో కలిసి అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ప్రారంభించి సందర్శించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా స్థాయి అధికారులను అభినందించి మెడల్స్‌తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పలువురు పాల్గొన్నారు.

## జగన్ రాజును సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్



**రాజంపేట, సెప్టెంబర్6 ప్రభాతవా ర్త**

రాజంపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ గా నియమితులైన ఇస్తా టిడిపి మండల గ్రామీణ అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య నాయుడు రాజంపేట టిడిపి అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ను గజమాలతో ఘనంగా సన్మానించారు. స్థానిక పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమించిన శుభ సందర్భంగా రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ శాఖామంత్రివర్యులు నారా లోకేష్ కి, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుకి ధన్యవాదాలు తెలియజేశారు. భారీ గజమాలతో జగన్మోహన్ రాజుని పార్టీ నాయకులతో కలిసి సుబ్బ నరసయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గన్నే సుబ్బ నరసయ్య నాయుడు మాట్లాడుతూ సిన్సియర్ గా పనిచేసిన ప్రతి కార్యకర్తని పార్టీ గుర్తిస్తుందని తెలిపారు. పార్టీ తన పై నమ్మకం ఉంచి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ గా తనను నియమించి నందున తన భాధ్యత మరింత పెరిగిందని, కార్యకర్తలకి అండగా ఉంటూ పార్టీకి మరింత బలం చేకూరే విధంగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టు సాధించి 2029 లో రాజంపేట లో తెలుగుదేశం పార్టీ ని తప్పకుండా గెలిపించుకునేల పని చేస్తానన్నారు.

## బొలెరో, ద్విచక్రవాహనం డి

**సుండుపల్లె, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**

ద్విచక్ర వాహనం మరియు డీజే సౌండ్ సిస్టంతో ఉన్న బొలెరో వాహనం రెండు ఢీకొన్న ఘటనపై శనివారం పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఈదల వంక దగ్గర గురువారం రాత్రి సమయంలో డీజే సౌండ్ సిస్టంతో ఉన్న బొలెరో వాహనం మరియు ద్విచక్ర వాహనం ఢీకొనగా ద్విచక్ర వాహన దారుడు దేరంగుల రవితేజ కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. తమ కుటుంబ సభ్యుడు దేరంగుల సతీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ముత్యాల శ్రీనివాసులు తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**పులివెందుల, సెప్టెంబరు 6, ప్రభాత వార్త:**

పులివెందుల అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బొగ్గుడుపల్లె లో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించడమైనది.ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ వర్షాలు పడుతున్నాయి కాబట్టి ప్రజలు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి అని, తోట్లు, నీటి డ్రమ్ములు, నీరు నిల్వ ఉంచుకొనే ఇతర పాత్రలపైన మూతలు ఉంచాలి అని, ఒక దోమ ఒక్కసారికి వంద నుండి రెండు వందల వరకు గుడ్లు పెట్టును కావున దోమను లార్వా దశలోనే అంతం చెయ్యాలి అని .దోమ గుడ్లు సాధారణంగా నీటి ఉపరితలంపై పెడతాయి.దోమ యొక్క జీవన చక్రం నాలుగు దశల్లో జరుగుతుంది.గుడ్డు దశ: నీటిలో పెడతాయి, 2-3 రోజుల్లో లార్వా అవుతాయి. లార్వా దశ : నీటిలో జీవిస్తుంది, 7-10 రోజులు ఉంటుంది. ప్యూపా దశ: 2-3 రోజులు ఉంటుంది, తర్వాత పెద్ద దోమగా మారుతుంది.పెద్ద దోమ దశ: నీటినుంచి బయటకు వచ్చి ఎగరడం మొదలు పెడుతుంది. దోమల ద్వారా వచ్చే ప్రధాన వ్యాధులు,ఏడిస్ దోమ ద్వారా డెంగ్యూ, చికున్‌గునియా,అనోఫిలిస్/ దోమ ద్వారా మలేరియా, క్యులెక్స్ దోమ ద్వారా ఫైలేరియాసిస్, జపనీస్ ఎన్‌సెఫలైటిస్ మొదలగు వ్యాధులు వస్తాయి అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్తలు సోమలింగారెడ్డి, లక్ష్మీదేవి ఆశా కార్యకర్త సావిత్రి పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ ను కలిసిన విజయ శేఖర్ రెడ్డి

**రాజంపేట, సెప్టెంబర్6 ప్రభాతవా ర్త**



రాష్ట్ర మంత్రివర్యులు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ రెడ్డి కలిశారు. ఉండవల్లి నివాసంలో నారా లోకేష్ ని కలిసి పార్టీ పరిస్థితులను వివరించినట్లు తెలిసింది. రాజంపేట పార్లమెంట్ అధ్యక్ష పదవి అవకాశము ఇవ్వాలని కూడా కోరినట్లు సమాచారం. కష్టపడి పని చేయాలని లోకేష్ సూచించినట్లు తెలిసింది.

## యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలం

కె.వి పల్లి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :


పోస్ట్ కార్డు ద్వారా కూటమి ప్రభుత్వానికి తెలియజేస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు

ఆరుకాలం శ్రమించి పండించిన రైతులకు కూటమి ప్రభుత్వం యూరియా సరఫరా చేయలేకపోయిందని వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి గుండ్లూరు జయరామచంద్రయ్య ఆరోపించారు. శనివారం కేవీ పల్లి మండలంలో రైతులు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో శ్రమించి వరి నాట్లు వేసుకున్నాము యూరియా ప్రభుత్వం సరఫరా చేయకపోవడంతో వ్యాపారస్తులు బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు యూరియా విక్రయించడంతో రైతులు మనోవేదనకు గురవుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వక్రీకరించి మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. ఇప్పటికైనా రైతుల బాధలను గుర్తించి ప్రభుత్వం వెంటనే యూరియాను సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దిగవగళ్ళ శ్రీనివాసులు రెడ్డి, బిసి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు బి రమేష్, మైనార్టీ నాయకులు సై పుల్ల, అల్తాఫ్ రైతు నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఖాదర్ భాష, రామ కొండారెడ్డి, కిరణ్ నాయుడు, మాజీ ఎంపీపీ నాగేశ్వర, సుగుణమ్మ, చందనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

లక్కిరెడ్డిపల్లి : సెప్టెంబర్ 06 ప్రభాతవార్త



మండల పరిధిలోని దిగువ వడ్డేపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యను బోధించిన ఉపాధ్యాయులు సి.మల్లికార్జున , పి.నాగార్జున లు ఉత్తమ ప్రతిభ కనబరిచడంతో మండల విద్యాశాఖ అధికారి 1 చక్రే నాయక్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, స్థానిక గ్రామ ప్రజలు కలిసి శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో చక్రే నాయక్ మాట్లాడుతూ దిగువ వడ్డెపల్లి లో చదివే విద్యార్థులను తెలుగు , ఇంగ్లీష్, మాథ్స్ సబ్జెక్టుల పరీక్షిస్తే చాలా మంది పిల్లలు ప్రతీ సబ్జెక్ట్ లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచారని గుర్తించి ఉపాధ్యాయులు సి.మల్లికార్జున, పి.నాగార్జున లను ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. అయితే ఈ మధ్య జరిగిన ఉపాధ్యాయ బదిలీలలో వీరు వంకగడ్డ మాల పల్లెకు వెళ్లారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ రమేష్ ఘన సన్మానం

లక్కిరెడ్డిపల్లి; సెప్టెంబర్ 06, ప్రభాత వార్త



మోడల్ స్కూల్లో పనిచేస్తున్న వరాల రమేష్ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని శనివారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్ లో ఉపాధ్యాయులు ప్రిన్సిపల్ వరాల రమేష్ ఎం రాజశేఖర్ జువాలజీ ఉపాధ్యాయులులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ రమేష్ లక్కిరెడ్డిపల్లిలో బోటనీ పీజీటీ ఉపాధ్యాయుడిగా పనిచేసి ప్రిన్సిపాల్ ప్రమోషన్ తో చిన్నమండెం ఏపీ మోడల్ స్కూల్ వెళ్లి అక్కడ మంచి పేరు సంపాదించుకొని మళ్లీ లక్కిరెడ్డిపల్లిలో ప్రిన్సిపాల్గా అడుగుపెట్టి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఎమ్మెల్సీ రామచంద్రా రెడ్డి డీఈవో సుబ్రమణ్యం చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఎంతో గర్వకారణమని ఉపాధ్యాయులు కొనియాడారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజ్కుమార్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## 15వ ఆర్థిక సంఘం నిధులు

తంబళ్లపల్లె సెప్టెంబర్ 6 ప్రభాతవార్త ః

మండలంలోని 21 పంచాయతీలకు 2025,26 ఆర్థిక ఏడాది 15వ ఆర్థిక సంఘ నిధులు రూ 1,01,31,139 విడుదలైనట్లు ఎంపీడీవో థామస్ రాజా తెలిపారు. బాలిరెడ్డిగారిపల్లె పంచాయితీకి రూ 5.58.225, దిగువపాలెంకు రూ 5.36.326, ఎద్దులవారిపల్లెకు రూ3.28.187, ఎగువసుగాలి తాండకు రూ2.95.952, గంగిరెడ్డిపల్లికు రూ4.09.618, గోపిదిన్నెకు రూ7.08. 496, గుండ్లపల్లెకు రూ 5.23.679, కన్నెమడుగుకు రూ 3.80.304, కోసువారి పల్లెకు రూ 9.43.224, కోటకొండకు రూ 4.53.040, కొటాలకు రూ 3.58.841, కుక్కరాజుపల్లికు రూ 3.70.297, మర్రిమాకుల పల్లెకు రూ 3.10.504, పంచాలమర్రికు రూ 2.38.684, పరషతోపుకు రూ 7.85.331, ఆర్ ఎన్ తాండకు రూ 5.44.719, రెడ్డి కోటకు రూ 3.55. 285, రేణి మాకులపల్లికు రూ 5.75.739, తంబళ్లపల్లెకు రూ 9.49.647, ఎర్ర సానిపల్లెకు రూ 2.07.065, జుంజురపెంటకు రూ2.97.946 నిధులు నా అనుమతి లేకుండా విడుదల చేరాదని అట్లు చేసిన కఠిన చర్యలు తప్పవని కార్యదర్శులకు ఎంపీడీవో థామస్ రాజా హెచ్చరించారు.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం

తొండూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:




ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తొండూరులో జరిగిన వేడుకలు అత్యంత ఉత్సాహభరితంగా, ఘనంగా సాగాయి. విద్యార్థులు తమ గురువులకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి,కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతంలోని ప్రముఖ ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, రమణారెడ్డి ఘన సన్మానం నిర్వహించారు. విద్యారంగంలో వీరి సేవలను గుర్తు చేస్తూ స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు వీరిని అభినందించారు. కృష్ణారెడ్డి విద్యార్థులలో క్రమశిక్షణ, కృషి, విలువల బోధనలో విశేష కృషి చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. అదే విధంగా రమణారెడ్డి తమ బోధనలోనే కాకుండా గ్రామంలో సాంఘిక కార్యక్రమాలలోనూ ముందుండి సేవలు అందించినందుకు ప్రశంసలు అందుకున్నారు. ఈ వేడుకలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని గురువులపట్ల గౌరవాన్ని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు సమాజానికి దిక్సూచి - వారిని గౌరవించడం ప్రతి విద్యార్థి బాధ్యత అని వివరించారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్
## మహిళల శ్రీ శక్తి బంపర్ హిట్

తంబళ్లపల్లె సెప్టెంబర్ 6 ప్రభాతవార్త ః

సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అమలు చేసిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ కాగా మహిళామణుల కోసం ప్రవేశపెట్టిన శ్రీ శక్తి పథకం బంపర్ హిట్ అయినట్లు తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ జయచంద్రారెడ్డి హర్షద్వానాల మధ్య ప్రకటించారు. శనివారం మొలకలచెరువు మార్కెట్ యార్డులో శ్రీ శక్తి పథకం విజయవంతం కావడంపై తంబళ్లపల్లె నియోజకవర్గ మహిళాలోకం వేలాదిగా తరలివచ్చి ప్రభుత్వానికి కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సతీమణి కల్పనా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాడు డ్వాక్రా సంఘాలతో ప్రారంభించి నేడు శ్రీ శక్తి ఉచిత బస్ సర్వీస్ వరకు అన్ని పథకాలు మహిళలకు ఇచ్చి వారికి రక్షణ కవచంగా నిలబడి మహిళా పక్షపాతిగా మారినట్లు ప్రశంసించారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు ఇంటి పట్టా, పక్కా ఇల్లు, ఉచిత గ్యాస్, తల్లికి వందనం, వడ్డీ లేని రుణాలు, మహిళకు రక్షణ, బాలిక విద్య, తల్లి బిడ్డ సంక్షేమంతో పాటు నేడు శ్రీ శక్తి తో మహిళలు కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉన్నట్లు చెప్పారు. జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రతి హామీని నెరవేర్చి వెనుకబడిన తంబళ్లపల్లి రైతాంగానికి హంద్రీనీవాజలాలు రప్పించిన ఘనత చంద్రబాబుకు దక్కినట్లు చెప్పారు. తంబళ్లపల్లె అభివృద్ధి కోసం ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కు సీఎం తో పాటు మంత్రులు పూర్తి సహకారం అందిస్తున్నారని భవిష్యత్తులో తంబళ్లపల్లె నియోజకవర్గం సమస్యల పరిష్కారానికి నేను చేస్తున్న కృషికి తెలుగుదేశం పార్టీ తోబాటు కూటమి నాయకులు, మహిళలు అండగా నిలవాలని కోరారు. అనంతరం జయచంద్రారెడ్డి దంపతులు నియోజకవర్గంలోని 1035 మహిళా సంఘాలకు రూ72.35 కోట్ల చెక్కును అందజేశారు.

## జీవనశైలి మార్పుతో రక్తపోటు, షుగర్, క్యాన్సర్, గుండె జబ్బులను ను నియంత్రణ చేయవచ్చు

పీలేరు, వాల్మీకిపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :

చక్కటి జీవనశైలి పాటిస్తే రక్తపోటు,షుగర్, క్యాన్సర్, గుండెజబ్బులు, పక్షవాతము వంటి జబ్బులను నియంత్రణ చేసుకోవచ్చును అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. తాటిగుంట పల్లి గ్రామం లో 104 సేవలలో భాగంగా హాజరైన ప్రజలకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఉన్న యాంత్రిక జీవనంలో ప్రతీ ఇంటిలో సగటున ఒక బి. పి, షుగర్ రోగి ఉన్నారని అన్నారు. ఈ జీవన శైలి లోపం వల్ల వచ్చు వ్యాధులు బి. పి, షుగర్, గుండె జబ్బులు, కాన్సర్స్, పక్ష వాతం, స్థులకాయం, వీటికి కారణాలు వంశపారంపర్యంగా కూడా వచ్చే అవకాశం యాభై శాతం ఉంది మరియు ఎక్కువ ఒత్తిడికి గురి కావడం, ఆలోచనలు, ఆతృత, ఉప్పు ఎక్కువ వాడకం, సరైన వ్యాయామం లేక పోవడం, అతిగా తినడం, ఎక్కువ మాంసాహారం తినడం, నీరు తక్కువగా త్రాగడం వంటి పరిస్థితులు, పట్టణ వాతావరణం వంటివి దోహదం చేస్తాయి. కావున ఈ రకపు జీవన శైలి లోప వ్యాధులు రాకుండా లేదా నియంత్రణ చేసుకోవడానికి ఆరోగ్యకరమైన జీవన శైలి అలవాటు చేసుకోవాలి అనగా రోజు ఆసనాలు చేయడం, అరగంట నడక, అరగంట యోగ చేయడం,


అవగాహన కల్పిస్తున్న వైద్యులు

ఎక్కువ నీరు త్రాగడం, ఆకుకూరలు, కాయగూరలు తినడం, మాంసాహారం తక్కువగా తినడం, పోగాకు, కట్లుపొడి, చుట్టలు బీడీ, సిగరెట్ లు, మత్తు పానీ యాలు త్రాగారాదు అని తెలిపారు. అనంతరం యోగ ప్రాధాన్యత గురించి కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ అరుణ, ఎమ్ఎల్హెచ్ పి పుష్ప ఏఎన్ఎమ్ అనసూయ, ఆరోగ్య కార్యకర్త వలిసాబ్, ఆశాకార్యకర్తలు, ప్రజలు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్జెడి, డిఈఓల అక్రమాలపై విచారణ చేపట్టాలి

ఎడ్యుకేషన్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :




కడప జిల్లా ఆర్ సి ఎం దయాసిస్ పరిధి లో ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ విషయాల్లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని బాధ్యులైన విద్యాశాఖ అధికారులు,ఆర్ సీఎం యాజమాన్యం జాన్సన్ చెట్టురి పై క్రిమినల్ కేసులు నమోదు కోరతూ శనివారం ప్రాంతీయ సంయుక్త సంచాలకులు పాఠశాల విద్య ఆర్జెడి కార్యాలయం ఎదుట పిడియస్ యు, ఏఐఎస్ బి, పియస్ యు ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా అంకన్న, సుబ్బారాయుడు, జయవర్ధన్ లు మాట్లాడుతూ. ఆర్ సిఎం దయాసిస్ ఆధ్వర్యంలో ఎయిడెడ్ పాఠశాలలో 26 పోస్టులు భర్తీ చేయడానికి కోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకొని రోస్టర్ పద్ధతి ప్రకారం పాటించకుండా వారికి ఇష్టం వచ్చినటువంటి పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసుకొని జిల్లా ట్రెజరీని మోసం చేస్తూ ప్రభుత్వం సొమ్మును జీతంగా తీసుకుంటున్నారని లేని విద్యార్థులని ఉన్నట్లు చూపించి ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించి కోర్టు ఆర్డర్ తెచ్చుకొని ఎయిడెడ్ ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయడం జరిగిందిని, పోస్టులు భర్తీలో అప్పటి, ప్రస్తుతం విద్యాశాఖ అధికారులు అనురాధ, మీనాక్షి,రాజగోపాల్ రెడ్డి, ఆర్జెడి శామ్యూల్ అవినీతి అక్రమాలకు పాల్పడి ఆర్ సిఎం పాఠశాలల యాజమాన్యానికి సహకరించి తప్పుడు పద్ధతుల్లో పోస్టులు భర్తీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యాశాఖ ఏడి విజయ్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ బి జిల్లా కార్యదర్శి సగిలి రాజేంద్రప్రసాద్,పిఎస్ యు జిల్లా కన్వీనర్ గోపి,పిడియస్ యు నగర నాయకుడు కార్తీక్, సురేంద్ర,సుదీర్, మహేష్, ఖలీల్,ఇంతియాజ్, మనోహర్, వెంకటేష్, శ్రీనివాసులు రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## 5జి టెక్నాలజీతో ఆరోగ్య సంరక్షణ

మదనపల్లె, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :



అతిధిని సన్మానిస్తున్న దృశ్యం

5జి టెక్నాలజీ ఆరోగ్య సంరక్షణతో పాటు స్మార్ట్ సిటిలు, పారిశ్రామిక ఆటోమేషన్, ఆన్లైన్ విద్యా రంగాల్లో వేగవంతమైన మార్పులకు దారి తీస్తొందని టెక్నికల్ నిపుణులు ఎన్.ప్రదీప్ తెలిపారు. శనివారం పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో 5జి, 6జి టెక్నాలజీలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6జి టెక్నాలజీ హైస్పీడ్, హలోగ్రాఫిక్స్ కమ్యూనికేషన్, ఏ-1 ఆధారిత స్మార్ట్ సేవల ద్వారా మానవ జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందన్నారు. ఈ రెండు టెక్నాలజీల అనువర్తనాలు కేస్ స్టడీస్ అనే అంశంపై ఆయన ప్రత్యేక టెక్నికల్ టాక్ నిర్వహించి వివరించారు. ఆధునిక కమ్యూనికేషన్ రంగంలో వస్తున్న మార్పులు, పరిశోధనలు, పరిశ్రమలకు దోహదం చేసే వాస్తవ ఉదాహరణలు విశ్లేశించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాముడు, హెచ్ఓడి డాక్టర్ కెవి.వరప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రంప్ విధించిన సుంకాలను రద్దు చేయాలి



నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు

మదనపల్లె, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :

అమెరికా అధ్యక్షులు ట్రంప్ విధించిన సుంకాలను రద్దు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి క్రిష్ణప్ప, కార్యవర్గసభ్యులు సాంబలు మాట్లాడుతూ అమెరికా నిర్ణయాల వల్ల రాష్ట్ర ఆక్వా, టెక్స్టైల్స్, గార్మెంట్స్ రంగాలు తీవ్రంగా దెబ్బ తింటున్నాయన్నారు. గార్మెంట్స్ మిల్లులు, ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న మహిళా కార్మికులు ఉపాధి ప్రమాదంలో పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రయోజనాలకంటే అమెరికా ప్రయోజనాలను కాడడడంలో ఆసక్తి చూపుతున్నారన్నారు. అమెరికా వీసా నిబంధనల కఠినతరం చేయడం సరికాదన్నారు. అమెరికా విధానాల పట్ల కేంద్ర ప్రభుత్వం మౌనంగా ఉండడం సరైనది కాదన్నారు. ఎగుమతి, దిగుమతులపై ట్రంప్ విధించిన సుంకాల టారీఫ్లను తక్షణం రద్దు చేయాలన్నారు. అమెరికా ప్రపంచ దేశాల మధ్య యుద్దాలను ప్రోత్సహించి ఆ యుధ వ్యాపారం చేస్తోందన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి, పట్టణ కార్యదర్శి మాదవ్, ముభారక్లు పాల్గొన్నారు.

## పి-4 విధానంపై అపోహలు సృష్టించడం మంచిది కాదు

### టిడిపి పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్జె.వెంకటేష్

మదనపల్లె, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :

పి-4 విధానంపై అపోహలు సృష్టించడం సమంజసం కాదని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్జె.వెంకటేష్ తెలిపారు. శనివారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పి-4 విధానంతో వైద్య, విద్య సౌకర్యాలు మెరుగుపడుతాయన్నారు. మదనపల్లె మెడికల్ కళాశాల విషయంలో ఎమ్మెల్యే రాజీనామా చేయాలని బిఎస్పి నాయకులు కోరడం హాస్యాస్పదం అన్నారు. గతంలో ఎన్డిఏ ప్రభుత్వం ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక్క మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఇందులో కేంద్రం 60శాతం, రాష్ట్రం 40శాతం పాలసీ తేస్తే రాష్ట్ర వాటా నిధులను విడుదల చేయడంలో గత వైకాపా ప్రభుత్వం విఫలం చెందడమే కాకుండా కేంద్రం ఇచ్చిన నిధులతో అరకొరగా భవనాలు నిర్మించి వదిలివేసిందన్నారు. దీంతో కాకినాడలో రెండవ ఏడాది కూడా అద్దె భవనాల్లో తరగతులు నిర్వహించే దుస్థితి వచ్చిందని గుర్తు చేశారు. మెడికల్ కళాశాల పేరుతో వైకాపా డ్రామా ఆడుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా తరువాతనే రాష్ట్రం ఆర్థికంగా లోటు ఉన్నా పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యంతో మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకొందని గుర్తు చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషాను విమర్శిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లికార్జున, ఉషారాణి, నాగమణి, ప్రమీలమ్మ, భారతి, భువనేశ్వర్రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్జె.వెంకటేష్

## ఆటోడ్రైవర్లను ఆదుకోవాలి

### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ


ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న సాంబశివ

మదనపల్లె, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :

మహిళలకు ఉచిత బస్సు పథకం పేరుతో నష్టపోతున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని ఆటో డ్రైవర్లకు ఇఎస్ఐతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటోలకు ఎఫ్సి సేవలు మదనపల్లె ఆర్టీఓ కార్యాలయంలోనే చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ముబారక్లు తెలిపారు. శనివారం నిమ్మనపల్లెలో ఆటో డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గత నెల 15నుంచి మహిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణం పథకం పేరుతో నష్టపోతున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఆదుకోవడానికి సెప్టెంబర్ 16న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా విజయవంతం చేయాలని కోరారు. చదువుకొన్న లక్షలాది మంది యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు లేకపోవడంతో స్వయం ఉపాధిగా ఆటోలు, వ్యానులు, ట్యాక్సీలను ప్రైవేటు ఫైనాన్స్ నుంచి అప్పులు చేసి మారుమూల గ్రామాల నుంచి పట్టణ ప్రాంతాలకు ప్రయాణీకులను తరలిస్తున్న ప్రభుత్వంకు కోట్లాదిరుపాయలు పన్నులు చెల్లిస్తూన్నారన్నారు. జిఓనెంబర్ 21, 31లను రద్దు చేయాలని గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానమైన కూడిలిలో ఆటోలు నిలుపుకోవడానికి పార్కింగ్ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. 16న జరిగే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో ఆటో డ్రైవర్లు అదరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు అస్లాం, రౌత్రెడ్డి, నరసింహా, సుధాకర్, అహ్మద్బాషా, సాకీర్, భాస్కర్రెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

పెద్దమండెం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలో ఉత్తమ రాష్ట్రస్థాయి అవార్డుకు ఉపాధ్యాయులుగా ఎంపికైన సిద్ధారెడ్డిని అలాగే మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పద్మజ మాధవి విజయలక్ష్మి వెంకటస్వామి నాగప్ప కౌసర్ అనీషా అశ్విని నాదముని రెడ్డి లను శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శాలువాలు కప్పి ప్రశంసా పత్రాలను అవార్డులను ఎంఈఓ మనోహర్ రామకృష్ణ అందజేశారు. తల్లి తండ్రి తర్వాత స్థానం ఉపాధ్యాయుల దేనని అన్నారు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దే అవకాశం ఒక ఉపాధ్యాయునికి మాత్రమే ఉందని అన్నారు. ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుని దిశా నిర్దేశాలను పాటించి ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని అన్నారు. విద్యార్థులకు సేవ చేయడం ఎంతో మేలు చేసే ఉపాధ్యాయులక్షణమని కొనియాడారు ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలబడి ఉన్నత పదవులు రాష్ట్రస్థాయి అవార్డులను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ భాగ్యమ్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన జనసేన శ్రీనివాస్

సుండుపల్లి, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త :



ఆరోగ్య మరియు ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ మాత్యులు సత్యకుమార్ యాదవ్కు రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ నాయకుడు రామ శ్రీనివాస్ పలు రకాల ఆంగ్యోగ్య శాఖకు సంబంధించి వినతి పత్రాన్ని అందజేసి తదనంతరం ఆయన మాట్లాడుతూ సుండుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని, మండలంలో 15 గ్రామపంచాయతీలతో సుమారు లక్ష మంది జనాభా కలిగిన మండలంలో 24 గంటలు సేవలు అందించే వైద్యశాల అత్యవసర సేవలుకోసం సుదూర ప్రాంతాలకు పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలియజేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందడం లేదని, విలేజ్ హెల్త్ క్లినిక్లు పూర్తి అయితే గ్రామపంచాయతీలోనే చిన్నచిన్న సమస్యలకు వైద్యం అందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ కుమార్, జనసేన వార్డు మెంబర్ గుగ్గిళ్ళ వెంకటేష్ మరియు గ్రామ పంచాయతీ మండల నియోజకవర్గ జిల్లా స్థాయి కేడర్ బీజేపీ జనసేన తెలుగుదేశం నేతలు ఉమ్మడి పార్టీల కూటమి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పశుపోషణ ఆవశ్యకతపై శిక్షణా కార్యక్రమం

పీలేరు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:

ఆత్మ చిన్నగొట్టిగల్లు బ్లాక్ ఆధ్వర్యంలో శనివారం పీలేరు మండలం, తలపుల గ్రామంలో పశుపోషణ ఆవశ్యకత పై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు డాక్టర్ రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ పాల ఉత్పత్తిని పెంచుకోడానికి పశుపోషణలో ప్రధానమైన సైలేజ్ తయారీ పద్ధతిపై రైతులకు అవగాహన కల్పించారు. సైలేజ్ విధానంలో తయారు చేసిన మేతను వాడుకోవడం ద్వారా ఆవుల పాల దిగుబడిని 2 నుండి 3 లీటర్లు అదనంగా పెంచుకోవచ్చుని చెప్పారు. పొదుగు వాపు వ్యాధి రాకుండా పాలు పిండిన తరువాత తీసుకోవలసిన తగిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. పాడి ఆవులకు ముందుగానే టీకాలు వేసుకోవడం ద్వారా గాలికుంటు, బొబ్బల వ్యాధి సోకి జరిగే అధిక నష్టాన్ని అరికట్టవచ్చని తెలిపారు. పుట్టిన దూడలకు 10 రోజుల తరువాత నుండి 6 నెలలు వ్యవధిలో పలుమార్లు పెరుగు మందును ఇవ్వడం వలన దూడలు ఆరోగ్యాకరమైన ఆవులుగా ఎదుగుతాయని అన్నారు. ఆత్మ ద్వారా 1 కేజీ మినరల్ మిక్చర్ ప్యాకెట్లు రైతులకు అందించారు. బాహ్య పరాన్న జీవులను అరికట్టే చర్యలో భాగంగా ఆవులకు పిడుదుల మందును స్ప్రే చేయించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బిటిఎం జ్యోత్స్న, రైతులు, వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.


మినరల్ మిక్సర్ ప్యాకెట్లను అందజేస్తున్న అధికారులు

## యూరియా సరఫరాలో వైఫల్యం




ప్రొద్దుటూరు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

రాష్ట్రంలోని రైతులకు కావలసిన యూరియాను సరఫరా చేయడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని యూరియా కొరతతో రైతుల పరిస్థితి దారుణంగా ఉందని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. శనివారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయం పండగ అన్న ముఖ్యమంత్రి పరిపాలించిన రాష్ట్రంలో వ్యవసాయం దండగా అన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గెలిపించుకోవడం ప్రజల దురదృష్టమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ముందస్తు ప్రణాళిక లేకపోవడంతోనే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని విమర్శించారు. ప్రతి సంవత్సరం ఆయా రాష్ట్రాలకు చెందిన రైతులకు అవసరమైన యూనియన్ బస్తాలను అంచనాలతో పాటు కేంద్రానికి పంపించవలసి ఉంటుందన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు కావలసిన యూరియా కన్నా తక్కువ కేటాయింపులు ఇవ్వడం వల్లే యూరియా కొరత ఏర్పడిందన్నారు. అంతేకాకుండా వ్యాపారులు బ్లాక్ మార్కెట్ ద్వారా అధిక ధరతో యూరియాను విక్రయించడం వల్ల కూడా కొరత ఏర్పడిందన్నారు. దీనికంతటికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధ్యత వహించాల్సి ఉందన్నారు. ప్రభుత్వ పాలనలో రైతుల పరిస్థితి అధ్వానంగా తయారైందని విమర్శించారు. అందుకే రైతుల కోసం ఈ నెల 9న పోరుబాట కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు అనంతరం రైతుల పోరుబాట గోడపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సమావేశంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైసిపి నాయకులు గోటూరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా మెలగండి



ముద్దనూరు. సెప్టెంబర్ 06. ప్రభాతవార్త:

సీజనల్ వ్యాధులపై ప్రజలు వైద్య సిబ్బంది అప్రమత్తంగా మెలిగి దోమలను లార్వాదశలోనే నిర్మూలించాలని జమ్మలమడుగు డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ గీత శనివారం తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కోడిగాళ్లపల్లె గ్రామంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో చేపట్టిన వైద్య శిబిరాన్ని డాక్టర్ గీత ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా మలేరియా అధికారిని మనోరమ పరిశీలించి గర్భిణీ స్త్రీలకు ఎప్పటికప్పుడు వ్యాధి నిరోధక టీకాలను అందించి గర్భిణీ స్త్రీల పర్యవేక్షణను ఆశ కార్యకర్త ఏఎన్ఎం పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కరిష్మా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ప్రసాద్ యాదవ్, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, ఆరోగ్య పర్యవేక్షకు లు రామారావు, ల్యాబ్ టెక్నీషియన్ జాసన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరము

తొండూరు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :

స్థానిక తొండూరు మండలంలోని తొండూరు గ్రామ పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సోమవారం ఉదయం 9 గంటలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొండూరు యందు పుష్పగిరి కంటి ఆసుపత్రి కడప వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం జరుగును కావున తొండూరు మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు వచ్చి తమ యొక్క కంటి సమస్యలు ఉన్న అన్ని వయసుల వారు ఆధార్ కార్డ్ ,మరియు ఆరోగ్య శ్రీ కార్డ్ తీసుకొని రావాలయునని, కంటి సమస్యలున్నవారు ఈ ఉచిత శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ఆరిఫుల్లా తెలియచేశారు.

## కొనసాగుతున్న అన్నదానం



ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త

టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణంలో గత నాలుగేళ్లుగా ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాల్ సమీపంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రజలు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా చల్లా రాజగోపాల్ యాదవ్ అన్నదానం నిర్వహించడం, ఇందుకోసం ఆయన మంచి నాణ్యత కలిగిన భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆయన మరింత కాలం పేదలకు సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, బంగి శివ, బోడే ప్రసాద్, యేసునాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు..

సుండుపల్లి, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చంద్రాజుగారి పల్లి సమీపంలో జూదం ఆడుతున్నారన్న సమాచారంతో ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులు తన సిబ్బందితో దాడి చేశారు. అక్కడ జూదం ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ. 3000/ లు నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.మండల పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## జాతీయ లోక్అదాలత్ను విజయవంతం చేద్దాం

పీలేరు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :


పోలీసులతో మాట్లాడుతున్న న్యాయమూర్తి

13న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ను విజయవంతం చేద్దామని పీలేరు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జియావుద్దీన్ షేక్ తెలిపారు. రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు పీలేరు ఇన్చార్జ్ 11వ అదనపు జిల్లా జడ్జి సూర్య నారాయణ మూర్తి సూచనలతో శనివారం ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి స్థానిక కోర్టు ఆవరణంలో పోలీసు శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ పీలేరు కోర్టు ఆవరణంలో 13న రెండవ శనివారం ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నామని, ఈ జాతీయ లోక్ అదాలత్ లో సివిల్, క్రిమినల్, మోటార్ వాహన, కుటుంబ తగాదాలు, చెక్ బౌన్స్, బ్యాంక్, బిఎస్ఎన్ఎల్ కేసులు పరిష్కరించడం జరుగుతుందని చెప్పారు. దీనికి న్యాయవాదులు, బీమా అధికారులు, కక్షిదారులు అందరూ సహకరించాలని తెలియజేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువగా రాజీకి అవకాశం ఉండే క్రిమినల్ కేసులు పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీలేరు, కలకడ సిఐలు యుగంధర్, బి. లక్ష్మన్న, ఎర్రవారిపాలెం, భాకరాపేట, సదుం, రొంపిచర్ల ఎస్సైలు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్, కోర్టు కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

## మార్పు కోసమే నమస్తే కార్యక్రమం



బద్వేల్ అర్బన్, సెప్టెంబర్ 6 , ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని బడుగు జీవుల జీవితాలలో మార్పు తెచ్చి ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతనంగా నమస్తే కార్యక్రమం ప్రవేశపెట్టిందని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని శనివారం మున్సిపాలిటీ పరిధిలో కమిషనర్ వాకమల్లు నరసింహారెడ్డి ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడుతూ భారతదేశంలో ఎలాంటి ఆదరణకు నోచుకోని వ్యర్థ పదార్థాలు సేకరించే వ్యక్తుల కోసం ఈ నమస్తే ప్రోగ్రాం ప్రవేశ పెట్టడం చాలా గొప్ప విషయమన్నారు. ప్లాస్టిక్, చిక్కెంటుకలు, చెత్త పదార్థాలను సేకరించి వ్యాపారం చేసుకునేటువంటి వ్యక్తులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన మార్పులు కొరకు ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా హాజరైన నవజీవన్ ఆర్గనైజేషన్ స్టేట్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ నమస్తే ప్రోగ్రాము ఉమ్మడి కడప జిల్లాలో మొట్టమొదటి సారిగా బద్వేల్ మున్సిపాలిటీలో ప్రారంభం చేసినందుకు మున్సిపల్ కమిషనర్ కు అలాగే నమస్తే ప్రోగ్రాం నోడల్ ఆఫీసర్ అయినటువంటి రమణయ్య కు ఆయన ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని అర్హులందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నమస్తే ప్రోగ్రామ్ లోకల్ ఇంచార్జ్ పెంచలయ్య, సర్వేయర్లు జహర, సుధామణి తదితరులు పాల్గొన్నారు.

## ఒకరి నేత్రదానం ఇద్దరు జీవితాలకు వెలుగునిస్తుంది



పీలేరు వాల్మీకిపురం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :

ఒకరి నేత్రదానం మరో ఇద్దరి జీవితాలను నిలబెడుతుందని వైద్యురాలు వైమాలతి అన్నారు. అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నేత్రధానం యొక్క ప్రాముఖ్యత, ఆవశ్యకత, ఎవరు నేత్రధానం చేయవచ్చు, ఎవరిని సంప్రదించాలి. అనే అంశం మీద అవగాహనా సదస్సులో ఆమె మాట్లాడుతూ మనదేశంలో నేటికీ 1.2మిలియన్ ల మంది కార్నియల్ అందత్వంతో బాధ పడుచున్నారని, ప్రతీ సంవత్సరము 20వేల నుండి 30వేల కొత్త కేసులు ఈ కార్నియల్ అంద్నత్వంతో నమోదు అవుచున్నాయి. కార్నియ అంటే కంటి నల్ల గుడ్డు పైన పారదర్శకంగా ఉండే పొర. ఈ పొరకు ఏదైనా గాయం అయి లేదా అంటు వల్ల స్వచ్ఛత పోతే కంటి చూపు పాక్షికంగా లేదా పూర్తిగా పోయి అందత్వం వస్తుంది. దీనినే కార్నియల్ బ్లాయిండ్నెస్ అంటారు. మరణించిన ఆరు గంటల లోపు నేత్రలను తీయవలసి ఉంటుంది. అందుకే చనిపోయిన వెంటనే దగ్గరలోని ఐ బ్యాంకు వారికి సమాచారం ఇవ్వాలి. మరణించిన వ్యక్తి వద్ద ఫ్యాన్‌లు ఆపి వేయాలి. ఏ. సి. లేదా కూలర్ లు ఆన్ చేసి ఉంచాలి. తడపిన దూదిని ఐస్‌తో పాటుగా మూతబడిన కంటి పైన ఉంచాలి. తలకింద తలగడ పెట్టి తల ఎత్తుగా ఉండేలా చూడాలి. నేత్రధానం వల్ల ఇద్దరు దృష్టి హీనులకు నేత్ర జ్యోతి లభిస్తుంది. ఎందుకంటే అందత్వంలో గల ఒక వ్యక్తికి, దానం లభించిన ఒక కన్నుని మాత్రమే దానంగా ఇవ్వడం జరుగుతుంది. కావున నేత్రధాన ఉద్యమంలో పాల్గొని ప్రజలను చైతన్యం చేద్దాం. ఈ సంవత్సరము సారాంశం నేత్రధానం చేద్దాం ప్రతీ రోజు హీరోలుగా ఉందాం. నేత్రదానాన్ని కుటుంబ వారసత్వంగా పాటించి ఇద్దరి అంధులకు చూపుని ఇద్దాం.అనంతరం నేత్రధాన అవగాహనా ప్రతిజ్ఞ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సర్వేలపల్లి రాధాక్రిష్ణను ఆదర్శంగా తీసుకోవాలి



పులివెందుల, సెప్టెంబర్ 6 , ప్రభాతవార్త:

పట్టణంలో ప్రభుత్వ ప్రవేట్ విద్యాసంస్థలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. సెప్టెంబర్ 5 సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి అయితే మిలాడనవమి సందర్భంగా ప్రభుత్వ సెలవు దినం కావడంతో ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలో శనివారం ఆరో తేదీ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పట్టణంలోని శ్రీ ఆరోబిందో ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అచ్చవెల్లి తదితర పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లల భవితవ్యాన్ని తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుదేనని, సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక సామాన్య ఉపాధ్యాయుడిగా ఉండి తర్వాత భారతదేశం నకు రెండో రాష్ట్రపతిగా, మహతత్వ వేత్తగా ఉండి విద్య పట్ల ప్రేమ, భోదనపై చూపిన తపన కారణంగా అయన పుట్టినరోజు ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. తర్వాత విద్యార్థులు ఉపాధ్యాయులకు జరిపిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు చివరిగా ఉపాధ్యాయులందరికి ఈ కార్యక్రమం లో పాఠశాలల అప ఉపాధ్యాయ బృందం , విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరసిద్ధి వినాయక నిమజ్జనం

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



స్థానిక మున్సిపల్ ఆఫీస్ శ్రీరామ అపార్ట్మెంట్ వద్ద 6 వ వార్షికోత్సవ వరసిద్ధి వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బొజ్జ గణపయ్య విగ్రహాన్ని ట్రాక్టలో ఎక్కించి చెక్కభజనలు డబ్బు వాయిద్యాలు బాణాసంచా పేలుళ్ల మధ్య రంగులు చల్లుకుంటూ మునిసిపల్ పార్కు పురవీధుల్లో వినాయకుని ఊరేగింపు కొనసాగింది. వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంపాటలో కాచన శ్రీనివాసుల రెడ్డి లడ్డు 50,100/, సుబ్రహ్మణ్యం కలశం చంబు 62,000/, మురళి వెండి విగ్రహం 50,100/, మల్లికార్జున్ వెండి బిల్లా 37,000/, సునీల్ నోట్ల దండ 30,100/ లకు వారు దక్కించుకున్నారు. లడ్డు దక్కించుకున్న కాచన శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆరోగ్యంగా కలకాలం ఉండాలని ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటూ లడ్డును స్థానిక ఎమ్మెల్యేకు అందజేస్తున్నట్లు తెలిపారు. భక్తిశ్రద్ధలతో గణనాధుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి అందాలని కమిటీ వారు కోరుకున్నారు. గణనాధుని కామనూరు ఏటిలో నిమజ్జనం చేశారు.

## గురువులను గౌరవించడం మనందరి కర్తవ్యం



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి

పీలేరు సెప్టెంబరు 6 ప్రభాతవార్త:

గురువులను గౌరవించడం మనందరి కర్తవ్యమని పీలేరు ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జియావుద్దీన్ తెలిపారు. శనివారం పీలేరు పట్టణం, కోటపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సుకు న్యాయమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వారితో గురుపూజోత్సవ విధి విధానాల గురించి ముచ్చటించారు. తల్లి తండ్రి తరువాత ఒక దైవంగా భావించేది గురువులనే అని, వారు ఈ దేశానికి వెన్నెముకని అన్నారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులు, గురువులు, పాఠశాలకు మంచి పేరు, ప్రఖ్యాతులు తెస్తూ, భావితరాలకు ఉపయోగపడేలా ఎదగాలని, అప్పుడే దేశానికి కూడా మంచి పేరు వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాలంటీర్ విధులను బహిష్కరిస్తున్నాం.

మైదుకూరు, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:



గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు 05 తేదీన అధికారికంగా విడుదల చేసిన ఆదేశాలకు సంభందించి ఆవేదన వ్యక్తం చేస్తూ ఐక్యవేదిక పిలుపు మేరకు ఉద్యోగుల బాధను పలుమార్లు అధికారులకు వినతి పత్రాల ద్వారా తెలియజేసినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడంతో రోజు రోజుకూ,ఉద్యోగుల ఆత్మ గౌరవాన్ని మరింత దిగజారుస్తూ,రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో ప్రాణ వాయువు లాంటి సచివాలయ ఉద్యోగుల శక్తిని నిర్వీర్యం చేసేలా అధికార వర్గాలు ప్రవర్తిస్తున్న తీరుకు నిరసనగా,గతంలో వాలంటీర్లు ఒక క్లస్టర్ కు పరిమితమై నిర్వహించిన విధులను సచివాలయ ఉద్యోగులకు ఒకటి కంటే ఎక్కువ క్లస్టర్లకు మ్యాప్ చేసి బలవంతంగా ఇంటింటికీ తిరిగే విధులు అప్పగిస్తున్న తీరుకు నిరసనగా 06 తేదీన వాట్సాప్ సర్వీస్ కు సంభందించి అవగాహనా ప్రతీ ఇంటికి బలవంతంగా సర్వీస్ నమోదు చేయాలని అధికారులు ఇచ్చిన సాధ్యం కాని ఆదేశాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ విధులు బహిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల మనోజ్ఞ మేరకు ఐక్యవేదిక మైదుకూరు జేఏసీ తరపున నిరసన తెలియజేస్తున్నామని తెలిపారు.ఆత్మ గౌరవ సమస్యతో కొట్టు మిట్టాడుతూ,గత్యంతరం లేని పరిస్థితిలో లక్షా పాతిక వేలమంది గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల మనోవేదన,అరణ్య రోదనల నేపథ్యంలో ఉద్యోగుల బాధ ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావాలనే ఏకైక ఉద్దేశంతో మాత్రమే నిరసన తెలియజేస్తున్నాం అన్నారు.

## ఘనంగా గణనాథుడి శోభాయాత్ర

సిద్ధవటం సెప్టెంబర్, 6 ప్రభాతవార్త:



వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా పూజ అందుకున్న గాంధీ వీధి గణనాథుడి శోభయాత్ర ప్రత్యేక నృత్యాలతో కోలాటాలు చెక్కభజన మధ్య వైబోవహితంగా సాగుతుంది మండల కేంద్రమైన సిద్ధవటం దిగువపేట గాంధీ వీధిలో గణనాథుడికి శనివారం గంగమ్మ చెంతకు నిమజ్జనానికి బయలుదేరాడు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి భవనాసి ఓబులయ్య ఉపసర్పంచ్ హిదాహితుల్లా విద్యా కమిటీ మాజీ చైర్మన్ మునిస్వామి మైనార్టీ నాయకుడు మహబూబ్ బాషా పసుపులేటి గంగయ్య విజయ్ తదితరులు పాల్గొన్నారు శోభయాత్రలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా మండల ఎస్సై మహమ్మద్ రఫీ సూచన మేరకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ధ్యానం ప్రాముఖ్యతపై అవగాహన





వేంపల్లె: సెప్టెంబర్ 06 (ప్రభాత వార్త):

స్థానిక వేంపల్లి శ్రీ చైతన్య హైస్కూల్ లో కడప పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీకి చెందిన పిరమిడ్ మాస్టర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ధ్యానం ప్రాముఖ్యతను వివరిస్తూ ఉపన్యాసాలు అందించారు. ఈ ధ్యానం కార్యక్రమంలో సంజీవ్, బాలశివ ప్రసాద్, రాము, వంశి రెడ్డి వంటి పిరమిడ్ మాస్టర్స్ పాల్గొని ధ్యానం చేయడం వల్ల కలిగే ఆత్మశాంతి, ఏకాగ్రత, మానసిక స్పష్టత వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఒత్తిడిని ఎదుర్కొంటున్న తరుణంలో ధ్యానం ఒక అద్భుతమైన సాధనమని ధ్యానం మాస్టర్ లు విశదీకరించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మెన్ చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ ధ్యానం ద్వారా విద్యార్థులు చదువులోనే కాకుండా జీవితంలోనూ విజయాలు సాధించగలరని తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అవార్డు పొందిన ఉపాధ్యాయులకు అభినందనలు



బద్వేలు అర్బన్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:

గురువుల దినోత్సవం సందర్భంగా బద్వేల్ బాలుర ఉన్నత పాఠశాల లో విశిష్ట సేవలందించిన ఉపాధ్యాయులను శనివారం ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా శారీరక విద్య ఉపాధ్యాయులు ఎస్. బాలయ్య జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతగా ఎంపిక కాగా,తెలుగు ఉపాధ్యాయులు ఎం. శివ ప్రసాద్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లను జిల్లా కలెక్టర్ , ఎమ్మెల్సీల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ మేరకు వీరిని శనివారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. అలాగే వారి విశిష్ట సేవల గురించి సాగించారు.ఈ విజయాలు కేవలం అవార్డులు మాత్రమే కాకుండా తరతరాల విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే నిజమైన గురువుల ప్రతిభకు వెలుగులీనే ఉదాహరణలుగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనీషా బేగం, చింతంరెడ్డి రామచంద్రారెడ్డి, మేకల రామసుబ్బయ్య, జి. భారతి, ఎ. భారతి, రామయ్య, జకరయ్య, కొండయ్య, నాగరాజ రెడ్డి, సుబ్బారావు, వెంకటరమణ, సి.వి. రమణ, పరిమళ జ్యోతి, శ్రీనివాసులు, బాలకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుకు సన్మానం



వేంపల్లి:సెప్టెంబర్ 06:(ప్రభాత వార్త)

ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధయురాలు ఫరీదా కు ఘనంగా సన్మానం నిర్వహించారు. స్థానిక ఉర్దూ మెయిన్ పాఠశాల లో ఆ పాఠశాల పీఎస్ హెచ్ ఏం అమన్నీ ఆధ్యారం లో్ఖ 2 స్టాలిన్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. షాల్వా ఫూల మాల తో సన్మానించి బహుకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుల గుర్తింపు ఈ్ఖ టీచర్ అవార్డు అన్నారు. ప్రతి టీచర్ ఇలాంటి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు కు దక్కించుకో వాలన్నారు.. ఉపాధయుల కృషి కి మారు పేరు ఈ ఇలాంటి అవార్డు రూపంలో గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వనిపెంట షకీలా, గౌసియా, ప్రభావతమ్మ తదితరులు పాల్గున్నారు.

## పండిట్ మల్హోత్రాకు శుభాకాంక్షలు

బద్వేల్ అర్బన్, సెప్టెంబర్ 6 , ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ డైరెక్టర్‌గా ఎంపిక అయిన మైదుకూరు నియోజకవర్గం జనసేన ఇంచార్జి పండిట్ మల్హోత్రా కు బద్వేలు జనసేన నాయకులు తుడిమెల్ల మురళి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆయన ముమ్ముందు ఉన్నత స్థానాలు అధిరోహించాలని మురళి ఆకాంక్షించారు. అలాగే జనసేన పార్టీ పటిష్టతకు మరింత కృషి చేయాలని కోరారు.



## జర్నలిస్టులకు ఘన సన్మానం

వాసవి క్లబ్ ఫౌండర్ కే సి గుప్తా గారి ఘనంగా జయంతి వేడుకలు

బద్వేల్ అర్బన్ సెప్టెంబర్ 06 ప్రభాతవార్త :



వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండర్ కల్వకుంట్ల చంద్రశేఖర గుప్త జయంతి వేడుకలలో భాగంగా వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శనివారం స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం నందు ఘనంగా సన్మానము నిర్వహించారు. వాసవి క్లబ్ ఫౌండర్ కే సి గుప్తా జయంతి వేడుకలు సందర్భంగా వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో వారం రోజులు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వాసవి క్లబ్ అధ్యక్షుడు అనుముల శెట్టి సిద్దయ్య వనిత క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ వాసవి క్లబ్ వారి సేవలు సామాన్యులకు ఒక వరం లాంటిది అని తెలిపారు. మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కే.వి సుబ్బారావు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవ నిరుపేదలైనటువంటి వారికి నిత్యవసర సరుకులు అదేవిధంగా ఆపద సమయంలో మేమున్నామంటూ భరోసా కల్పిస్తున్న వాసవి క్లబ్ వనిత క్లబ్ సభ్యులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బద్వేల్ పట్టణంలోని పలు రకాల పత్రికలలో జర్నలిస్టు వృత్తిలో విధులు నిర్వహిస్తున్న పలువురు జర్నలిస్టులనుఆహ్వానించి జై వాసవి జై జై వాసవి. వాసవి క్లబ్ వ్యవస్థాపకులు. కే సి గుప్తా గారి జయంతి వారోత్సవాల సందర్భంగా రాష్ట్రమంతా జర్నలిస్టు వృత్తిలో విధులు నిర్వహిస్తున్న వారిని సన్మానించాలని పెద్దల ఆదేశాల మేరకు శనివారం బద్వేల్ అమ్మవారిశాలలో వాసవి క్లబ్ మనిత క్లబ్ ఆధ్వర్యంలో బద్వేల్ ప్రాంతంలో వివిధ పత్రికలు చానల్లో సేవలు అందించిన విలేకరులకు సన్మానం జరిగినది.సీనియర్ జర్నలిస్ట్ చలపాటి రవికుమార్, వల్లంకొండు వెంకటరమణ, కొండపల్లి వెంకట సుభాష్ కుమార్, మెంటా నాగేంద్ర, చెవుల ప్రసాద్, చీదెళ్ల సుబ్బారావు,చీదెళ్ళ వెంకటసుబ్బయ్య. పలువురి జర్నలిస్టులకు వారు గర్వంగా సన్మానించారు. మా ఆహ్వానం మేరకువచ్చిన ప్రతి ఒక్క విలేకరి కి ధన్యవాదములుతెలిపారు . ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు అనుముల శెట్టి సిద్దయ్య. సెక్రెటరీ బచ్చు సందీప్. ట్రెజరర్ బైసాని సుమంత్. వనిత క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి. సెక్రెటరీ తులసి వసుంధర. ట్రెజరర్ ఉరిమి పద్మావతి. ఇంటర్నేషనల్ ప్రోగ్రాం.కో.ఆర్డినేటర్ కుప్పం వెంకట సుబ్బారావు గారు దొంతం శెట్టి జయ కుమార్ గారు.చాటకొండు వెంకటసుబ్బయ్య సరస్వతి పథకం ఇంచార్జ్. భార్గవ్ గారు జోనల్ చైర్మన్. మాజీ వాసవి క్లబ్ అధ్యక్షులు. తిరువీధి మురళీకృష్ణ. వాసవి క్లబ్ మాజీ ట్రెజరర్ పెసల సుధాకర్. తదితరులు పాల్గొన్నారు.



## రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావడం అభినందనీయం

26,సార్లు రక్తదానం చేసిన జనసేన యువ నాయకులు నరసింహులు

బద్వేల్ అర్బన్ ,సెప్టెంబర్ 06, ప్రభాతవార్త :



పట్టణంలోని పద్మావతి ఆసుపత్రిలో ఆపదలో ఉన్న మహిళకు రక్తం అవసరమని తెలియగానే బ్లడ్ డోనార్ సభ్యులు, నియోజకవర్గం జనసేన యువ నాయకులు నరసింహులు ముందుకు వచ్చి రక్తదానం చేయడం వలన సకాలంలో మహిళ నార్మల్ డెలివరీ అవ్వడం జరిగిందని సమాచారం, బద్వేల్ పట్టణం జనసేన యువ నాయకులు నరసింహులు ఆపదలో ఉన్న అనేకమందికి దాదాపు 20 సార్లు రక్తదానం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు, ప్రతిరోజు అనుకోకుండా అనేకచోట్ల రోడ్డు ప్రమాదాలు తరచుగా జరుగుతూ అలాగే గర్భిణీ మహిళలు కాన్పు సమయంలో రక్తం తక్కువ వచ్చి సకాలంలో రక్తం దొరకక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా చోటుచేసుకున్న విషయం అందరికీ తెలిసిన విషయమే, ఈ నేపథ్యంలో జనసేన యువనాయకులు బద్వేల్ పట్టణంలో దాదాపు 20 సార్లు అనేక అత్యవసర సమయంలో రక్తదానం చేపట్టి తన మానవత్వాన్ని చాటుకోవడం వలన పట్టణంలోని పలువురు డాక్టర్లు బ్లడ్ గ్రూప్ డోనర్స్ వారి సేవలను ప్రశంసించారు, నరసింహులు లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ప్రతి ఒక్కరు కూడా ఆపద సమయంలో అవసరమైన వారికి రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతగా నిలవాలని పద్మావతి హాస్పిటల్ డాక్టర్ పద్మావతి, గైనకాలజిస్ట్ డాక్టర్ దివ్య, డాక్టర్ వైవి సరస్వతి, డాక్టర్ హరికిరణ్,డాక్టర్ హుస్సేన్, డాక్టర్ సుబ్బారెడ్డి, తో పాటు పలువురు వైద్యులు తెలిపారు, రక్తదానం చేయడం వలన ఎటువంటి ఇబ్బంది ఉండదని ఎటువంటి అపోహలకు గురికాకుండా స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు ఆపద సమయంలో రక్తదానం చేయవచ్చన్నారు, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరు కూడా ఫ్రూట్స్, ఆకుకూరలు, కోడిగుడ్లు, ఓ ఆర్ ఎస్ లాంటి జ్యూస్ లాంటి పౌష్టిక ఆహారం తీసుకోవాలని వారు తెలిపారు. అనంతరం బ్లడ్ డోనర్స్ గ్రూప్ అడ్మిన్ మరియు సభ్యులు అందరికీ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## అమ్మినేనిచే నాగోతు, సత్య కుమార్‌లకు సన్మానం

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించినటువంటి నాగోతు రమేష్ నాయుడు, మంత్రి సత్య కుమార్ లకు శనివారం రాజంపేట ఏపీ చంద్రారెడ్డి గార్డెన్స్‌లో జరిగిన ఆత్మీయ సభలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు అమ్మినేని విజయేంద్ర బాబుచే ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా సభలో విజయేంద్ర బాబు మాట్లాడుతూ చిన్ననాటి నుండి ఆకుంటిత దీక్షతో బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి నాగోతు రమేష్ నాయుడు పార్టీ శ్రేయస్సు కోసం విశేషంగా కృషి చేశారన్నారు. పార్టీ నేడు నాగోతు రమేష్ నాయుడుకు రాష్ట్ర కార్యదర్శి పదవి ఇవ్వడం సహేతుకం అన్నారు. పార్టీ కష్టపడ్డ వ్యక్తులను పార్టీ గుర్తిస్తుందనేందుకు రమేష్ నాయుడు ఉదాహరణ అన్నారు. రమేష్ నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో బిజెపి పటిష్టంగా తయారవుతుందని నమ్మకాన్ని విజయేంద్ర బాబు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో షాప్ చైర్మన్ రవి నాయుడు, తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, కోడూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా అమ్మినేని విజయేంద్ర బాబు, నాగోతు రమేష్ నాయుడు మంత్రి సత్య కుమార్ లకు వెంకటేశ్వరస్వామి చిత్రాన్ని బహుకరించడం జరిగినది.



# బొప్పాయికి నిర్ణయించిన ధరను అమలు చేయాలి

చిట్వేలి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:

దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో బొప్పాయికి ఉన్న గిరాకీ అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రైతులు వద్ద నుంచి వ్యాపారస్తులు పంటను కొనుగోలు చేయాలని, అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ అన్నారు. గడిచిన రెండు రోజుల క్రితం బొప్పాయి ధర 5 రూపాయలకు క్షీణించడంతో నియోజకవర్గ పెద్ద ఎత్తున నిరసనలు తలెత్తయి. ఈ క్రమంలో శనివారం కలెక్టర్ చామకూరి సబ్ కలెక్టర్ భావన, ఏఎస్పి మనోజ్ రామ్నాథ్ హెగ్డే లతో కలిసి చిట్వేలి మరియు కోడూరు మండలాలను సందర్శించారు. స్థానిక ఎం గొల్లపల్లి, దేవమాచుపల్లి, రామాపురం గ్రామ బొప్పాయి పంటలను పరిశీలించి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఇంతవరకు తమ పొలంలో కాయలను కోత చేయలేదని, మొదటి కోతకు 5 రూపాయల ధర వస్తే మాకు ఆత్మహత్యలు శరణ్యమని రైతులు వాపోయారు. తదుపరి దళారీలతో, సబ్ దలారీలతో సమావేశం నిర్వహించారు. అనంతరం రెవెన్యూ కార్యాలయంలో మీడియా మిత్రులతో మాట్లాడుతూ అత్యధిక వర్షాలు ఉన్న రాజస్థాన్, లక్నో రాష్ట్రాలు మినహాయించి ఢిల్లీలో కిలో బొప్పాయి ధర ఏపీఎంసీ సమాచారం ప్రకారం 40 రూపాయల ఎగువుగా ఉందన్నారు.కాగా స్వార్జనకు అలవాటుపడ్డ వ్యాపారి,దళారీ రేటును తగ్గిస్తున్నారన్నారు. ఈ విధానానికి అడ్డుకట్ట వేసే విధంగా ఏపీఎంసీ సమాచారం ప్రకారం బొప్పాయికి అందిన రేటును ప్రతిరోజు పర్యవేక్షించి దళారీ,వ్యాపారి రైతులతో మాట్లాడి ప్రభుత్వం ఒక రేటు నిర్ణయిస్తుందని అన్నారు. నిర్ణయించిన రేటును వ్యతిరేకించి ధరను తగ్గిస్తే ఎలాంటి చర్యల కైనా ఇక ఉపేక్షించమని కలెక్టర్ చామకూరి తెలిపారు. ఏ రైతుకైనా ఇబ్బంది జరిగితే కంట్రోల్ రూమ్ కు ఫిర్యాదు చేయవచ్చని, స్థానిక ఉద్యాన శాఖ అధికారితోపాటు, రెవెన్యూ అధికారి బొప్పాయి పరిస్థితులను సమీక్షిస్తారన్నారు. ఇబ్బంది జరిగిందని తమకు తెలిపితే చెక్ పోస్టు వద్ద సంబంధిత వాహనాన్ని నిలిపివేస్తామన్నారు. కోడూరు, ఓబులవారిపల్లి మండలాల రైతులు బొప్పాయి పంటను ముందుగా సాగు చేశారని పంట చివరి దశలో ఉన్నదని అన్నారు. కాగా చిట్వేలి పుల్లంపేట పెనగలూరు ప్రాంతాలలో సాగు ఆలస్యం కావడంతో కోత మొదటి దశలోనే కొన్నిచోట్ల ఉన్నదన్నారు. నియోజకవర్గంలో 1515 ఎకరాలలో పంట సాగు అయిందని ఒక ఎకరాకు 22 టన్నుల దిగుబడి అంచనా ప్రకారం ఇప్పటికే 34,500 టన్నుల పంట ఎగుమతి అయిందని ఇక మిగులు 23,900 టన్నులు ఉంటుందన్నారు. దీపావళి, దసరా పండుగలు సమీపిస్తుండడంతో బొప్పాయి పంటకు ధర ఇంకా పెరిగే అవకాశం ఉందని తెలిపారు. మొదటి రెండవ కోత సమయంలో ఉన్న బొప్పాయి కి కిలో ధర 7 రూపాయలుగా, మూడవ దశలో కోత ఉన్న పంటకు 7 రూపాయలకు దిగువుగా వ్యాపారులు రైతులకు చెల్లించాలని ఆజ్ఞాపించారు. త్వరలోనే ప్రతిరోజు బయట రాష్ట్రాల గిరాకీ అనుకూలంగా ధరను నిర్ణయించే ప్రక్రియను పటిష్టంగా అమలుపరుస్తున్నామని అన్నారు. ఇదే పాలసీని అరటి, మామిడి తదితర వాణిజ్య పంటలకు అన్వయిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఏ ఒక్క రైతు ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బొప్పాయి రైతులకు న్యాయం చేసే విధంగా అధికారులతో ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో స్పందన రెడ్డి,రెవిన్యూ, వ్యవసాయ ఉద్యాన శాఖ అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున రైతులు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.



బొప్పాయి పంటను పరిశీలిస్తున్న కలెక్టర్.



మీడియాతో మాట్లాడుతున్న కలెక్టర్ చామకూరి